మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శుక్రవారం | 21-11-2025 | సంపుటి : 14 | సంచిక :165 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Friday | 21-11-2025 | Volume :14 | Issue:165 | Pages:8 | Cost : 3 |

**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

# పాత రిజర్వేషన్లలోనే సర్పంచ్ ఎన్నికలు



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎన్‌ఈసీ) సిద్ధమవుతోంది. నవంబర్ 26 లేదా 27వ తేదీన పంచాయతీ ఎన్నికల నగారా మోగనుందని తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలను నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ ఎన్నికల నిర్వహణపై ఇప్పటికే జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. ఈ ఎన్నికలను చాలా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లకు ఎస్ఈసీ స్పష్టం చేసింది.మరోవైపు.. పంచాయతీల్లో ఓటరు జాబితా మరోసారి సవరణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) బుధవారం షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ రోజు అంటే.. గురువారం నుంచి నవంబర్ 23వ తేదీ వరకు గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించాలని నిర్ణయించింది. 20వ తేదీన ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణ, తప్పుల సవరణ చేయనుంది. 21వ తేదీన ఓటర్ల దరఖాస్తులు, అభ్యంతరాలను పరిష్కరిస్తుంది. 23వ తేదీన ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల ప్రచురణ ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం బుధవారం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారులకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) రాణి కుముదిని ఆదేశాలు జారీ చేసిన విషయం విదితమే.డిసెంబర్ 1 నుంచి 9 వ తేదీ వరకు ప్రజా పాలన వారోత్సవాలు జరుగుతాయి. ఆ తర్వాత ఈ ఎన్నికల నిర్వహించాలని ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియపై రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ, రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టి సారించాయి. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ లోపు పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తేనే.. కేంద్ర ఆర్థిక సంఘం నుంచి నిధులు విడుదలయ్యే అవకాశం ఉంది.



## తెలంగాణ స్థానిక ఎన్నికల్లో జనసేన పోటీ

రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం నిర్ణయం తీసుకుంది. గురువారం ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి పది జిల్లాల నాయకులతో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో పోటీ చేసేందుకు నాయకులు సిద్ధం కావాలన్నారు. ప్రజల సమస్యలపై పోరాడుతూ అందర్నీ కలుపుకొని పార్టీని విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

## రాజమౌళిని జైలులో వేయాలి



2 లో

**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :**ప్రముఖ సినీ దర్శకుడు

## త్రుటిలో ప్రాణాపాయం



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :**హైదరాబాద్ లోని కాచిగూడ రైల్వే స్టేషన్ లో ఓ ప్రయాణికుడు త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డాడు. వేగంగా వెళుతున్న రైలులో నుంచి ప్లాట్ ఫాంపై దిగేందుకు ప్రయత్నించి కిందపడ్డాడు. ప్లాట్ ఫాంకు రైలుకు మధ్యలో ఇరుక్కుపోయాడు. అక్కడే ఉన్న రైల్వే కానిస్టేబుల్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఆ ప్రయాణికుడికి ప్రాణాపాయం తప్పింది. స్టేషన్ లోని సీసీటీవీ కెమెరాలో రికార్డైన ఈ సంఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రయాణికుడిని కాపాడిన ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ పంకజ్ కుమార్ శర్మను అధికారులు అభినందించారు. కదులుతున్న రైలులోకి ఎక్కడం కానీ, దిగడం కానీ చేయొద్దంటూ ప్రయాణికులను హెచ్చరించారు.

## సినిమాల పైరసీపై సీరియస్



2 లో

## రాష్ట్రపతి ముర్ము పర్యటన.. ట్రాఫిక్ ఆంక్షలు



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :** తిరుమల పర్యటన ముగించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శుక్రవారం మధ్యాహ్నం 1.10 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి నేరుగా ఆమె రాజ్ భవన్‌కు వెళ్తారు. మధ్యాహ్నం భోజనం చేసి.. రాజ్ భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత 3:50 గంటలకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి ఆమె చేరుకుంటారు. సాయంత్రం 4.00 గంటలకు రాష్ట్రపతి నిలయం వేదికగా నిర్వహించే భారతీయ కళా మహోత్సవాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రారంభిస్తారు. తిరిగి సాయంత్రం 6:15 గంటలకు ఆమె తిరిగి రాజ్ భవన్‌కు చేరుకుంటారు.రాత్రి తెలంగాణ రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ముర్ము బస చేయనున్నారు. 22వ తేదీ అంటే..శనివారం ఉదయం 9:30 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్ట్ నుంచి ప్రత్యేక విమానంలో ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లాలోని పుట్టపర్తికి బయలుదేరి వెళ్తారు. శ్రీ సత్యసాయి బాబా శత జయంత్యోత్సవాల్లో రాష్ట్రపతి ముర్ము పాల్గొనున్నారు. రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.ఈ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాల్లో ఇప్పటికే భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు. బుధవారం అంటే నవంబర్ 19వ తేదీన పుట్టపర్తిలో జరిగిన బాబా జయంతి ఉత్సవాల్లో ప్రధాని మోదీతోపాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్, ప్రముఖ నటి ఐశ్వర్యా రాయ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇక కేసీఆర్ అనేది గతం అన్న కోమటిరెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదిరి తాము ఇక్కడ అరెస్టులు చేయడం లేదని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని స్పష్టం చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో ఇకపై కేసీఆర్ అనేది గతమని ఆయన అన్నారు. ఆయన శకం ముగిసిందని, భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీదేనని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆయన అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కయ్యాయని, ఈ విషయం ప్రజలకు అర్థమైంది కాబట్టే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిందని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ ఆమోదం తెలిపిన విషయంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, తాము ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే ప్రతిపక్షమంతా ఎప్పుడో జైలులో ఉండేదని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్ములా ఈ-కారు రేసు కేసులో రాజకీయ జోక్యం లేదని అన్నారు. చట్ట ప్రకారమే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు. ప్రతిపక్షల నేతల విచారణలో తమ ప్రమేయం ఉండదని తేల్చి చెప్పారు.

## రేవంత్ రెడ్డి పై బండి సంజయ్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :** ఫార్ములా ఈ-కారు రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఏసీబీ ప్రాసిక్యూషన్‌కు తెలంగాణ గవర్నర్ అనుమతిచ్చిన నేపథ్యంలో, ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీ ఏమి చెబుతుందని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, ఇప్పుడు ముఖ్యమంత్రి ఏమి చేస్తారో చూడాలని అన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని నిత్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తుంటారని ఆయన గుర్తు చేశారు. ఇన్నాళ్లూ గవర్నర్ అనుమతి ఇవ్వవద్దనే ముఖ్యమంత్రి కోరుకున్నారని వ్యాఖ్యానించారు. అవినీతిపరుల ఆస్తులను జప్తు చేస్తామని రేవంత్ రెడ్డి గతంలో అన్నారని, ఇప్పుడు గవర్నర్ అనుమతి ఇచ్చినందున ఆ దిశగా

2 లో

## కేటీఆర్, గోరెటి వెంకన్నకు బిగ్ రిలీఫ్..





**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్సీ గోరెటి వెంకన్నకు తెలంగాణ హైకోర్టు లో బిగ్ రిలీఫ్ దొరికింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో వారిద్దరిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని నమోదైన కేసులో ఊరట లభించింది. 2023 ఎన్నికల సమయంలో తెలంగాణ సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి వద్ద ఇంటర్వ్యూలు చేశారని కేటీఆర్, గోరెటి వెంకన్నపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. కోడ్ ఉల్లంఘిస్తూ అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారనీ పోలీసులు కేసు పెట్టారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా.. ప్రభుత్వ పథకాలపై గోరెటి వెంకన్నను కేటీఆర్ ఇంటర్వ్యూ చేశారని విచారణ సందర్భంగా పోలీసుల తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ పార్టీకి లబ్ధి చేకూర్చే విధంగా ఆ ఇంటర్వ్యూ ఉందని తెలిపారు. అయితే, రాజకీయ లబ్ధి కోసమే కేసు నమోదు చేశారని కేటీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇరువైపులా వాదనలు విన్న హైకోర్టు.. కేటీఆర్, గోరెటి వెంకన్నపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

## దేశమంతటా సన్న బియ్యాన్ని పంపిణీ చేయండి..



**హైదరాబాద్, నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్) :** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల్లో వినియోగదారులకు సన్న బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ఈరోజు (గురువారం) ఉదయం హోటల్ తాజ్‌కృష్ణలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ విషయాన్ని కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలు తినే బియ్యాన్ని సరఫరా చేస్తేనే సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని ముఖ్యమంత్రి అన్నారు. తెలంగాణలాగే కేంద్రం కూడా దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ అంశాన్ని పరిశీలించాలని కేంద్రమంత్రి కోరారు. అవసరమైతే అధ్యయనం చేసి తగు నిర్ణయం తీసుకోవాలని వినతి చేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారు. పూర్తిస్థాయి అధ్యయనం తర్వాత పరిశీలించి దేశవ్యాప్తంగా సన్న బియ్యం పంపిణిపై నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.కాగా.. తెలంగాణ వ్యాప్తంగా రేషన్‌కార్డుదారులకు ప్రభుత్వం సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ నెలకు 6 కిలోల చెప్పున సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం మొదలైన విషయం తెలిసిందే.

# రాజమౌళిని జైలులో వేయాలి

ఎస్ఎస్ రాజమౌళి హనుమంతుడిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఓ కార్యక్రమంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలపై గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసిన రాజమౌళిని జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు రాజాసింగ్ ఓ వీడియోను విడుదల చేశారు.దేవుళ్లపై నమ్మకం లేనప్పుడు, వారి పేరుతో సినిమాలు తీసి కోట్లాది రూపాయలు ఎందుకు సంపాదిస్తున్నారని రాజమౌళిని నిలదీశారు. ప్రభాస్‌తో 'బాహుబలి' సినిమా తీసి, అందులో శివలింగాన్ని ఎత్తించి కోట్లు సంపాదించుకుని, ఇప్పుడు హిందూ దేవుళ్లపై నమ్మకం లేదని మాట్లాడటం సరికాదన్నారు. హిందూ ధర్మంపై అభిమానం లేని రాజమౌళి సినిమాలను హిందువులంతా బహిష్కరించాలని పిలుపునిచ్చారు.'వారణాసి' సినిమా ప్రచారం కోసమే ఇలా మాట్లాడారా, లేక నిజంగానే నాస్తికులా అనే విషయంపై రాజమౌళి స్పష్టత ఇవ్వాలని రాజాసింగ్ డిమాండ్ చేశారు. రాజమౌళి హిందూ దేవుళ్లను కించపరచడం ఇది మొదటిసారి కాదని, గతంలో రాముడు, కృష్ణుడిపై కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశారని గుర్తుచేశారు. ఇలాంటి దర్శకుడిపై హిందువులు ఫిర్యాదులు చేయాలని ఆయన కోరారు.

# రేవంత్ రెడ్డి పై బండి సంజయ్ వ్యాఖ్యలు

ఏమైనా చర్యలు తీసుకుంటారా అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టుల అంశంపై కూడా బండి సంజయ్ స్పందించారు. అర్బన్ నక్సలైట్లు చిన్నపిల్లలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కార్లలో తిరుగుతూ సొంత పైరవీలు చేసుకుంటూ కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని అమాయక యువత అర్థం చేసుకోవాలని సూచించారు

# సినిమాల పైరసీపై సీరియస్

సినిమాల పైరసీపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. పైరసీని అరికట్టేందుకు ప్రత్యేక వింగ్ ఏర్పాటు చేయాలని సీఎం అధికారులకు సూచించారు. ఈ అంశంపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఐ-బొమ్మ రవి అరెస్ట్ తర్వాత అప్రమత్తమైన రాష్ట్ర ప్రభుత్వం.. పైరసీని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దృష్టి సారించింది. ఈ నేపథ్యంలోనే పలువురు సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ చర్చించినట్లు సమాచారం. పైరసీ విషయంలో కఠినంగా వ్యవహరించాలని వారు సీఎంను కోరినట్లు తెలిసింది.

# చౌదరిగుడలో గుంతలను పూడ్చాలని - కమిషనర్ ని కలిసిన వినోద్



**పోచారం నవంబర్ 20 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగుడాలో ఇటీవల రోడ్ రిపేర్ కారణాల వలన తోవ్విన గుంతలను అలాగే వదిలి వేయడం వలన ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారని, ఘట్కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశవపావుల వినోద్ కుమార్ వినతిపత్రంతో పోచారం మున్సిపల్ కమిషనర్ ను కలిసి సిమెంటుతో గుంతలు పూడ్చాలని వినతిపత్రం సమర్పించడమైనది. కమిషనర్ మాట్లాడుతూ త్వరలో గుంతలను పూడ్చివేస్తామని అని అన్నారు.

# కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందించిన బండి రమేష్



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ గురువారం కూకట్ పల్లి తహసిల్దార్ కార్యాలయం లో నియోజకవర్గంలో ని లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను నేరుగా అందజేసి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేసారు, తెలంగాణ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రభుత్వ కార్యక్రమానికి సంబంధించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏదైనా జరిగితే అక్కడ ప్రోటోకాల్ ప్రకారం ఉన్న ముఖ్య అధికారి, ప్రభుత్వం మరియు ఆ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ప్రతినిధిలు మరియు తదితర శాఖల మంత్రుల ఫొటోలు,అలాగే ఆ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు తెలియజేస్తూ ఒక బ్యానర్ రూపం ప్రదర్శిస్తూ సదరు కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత అధికారుల పైన ఉందని అది రాజ్యాంగ పరమైన సూచిక అని బండి రమేష్ అన్నారు ఈ కార్యక్రమం లో నాగిరెడ్డి, పుష్ప రెడ్డి ,ప్రవీణ్, కృష్ణ రాజ్పుత్, అరవింద్ రెడ్డి, అప్పారావు, రంగస్వామి, జమీర్ ,రాజు, శివ చౌదరి, సంధ్య రజిత తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు పన్నెండు క్వింటాళ్ల పత్తి పంట నిబంధన అమలు చేయాలి. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్.

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల ఎకరాకు ఎడు క్వింటాళ్ల పత్తి పంటను మాత్రమే కోనుగోలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం అనడం సిగ్గుచేటని పన్నెండు క్వింటాళ్ల పత్తి పంట కోనుగోలును చేయాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్ అన్నారు.గురువారం మండల సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పత్తి రైతుల సమస్యలపై జంజారలోని వినాయక జిన్నింగ్, ధర్మగడ్డ తండా లోని లక్ష్మి శ్రీనివాస మిల్లు ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ, ఆధిక వర్షాల వలన తేమ శాతం ఎక్కువగా ఉందని రైతులు ఆధిక వర్షాలతో నష్టపోగా కేంద్ర ప్రభుత్వం నియమనిబంధనతో మిల్లర్లు రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు.రైతులకు ఆంక్షలు పెట్టి పెట్టుబడిదారులకు అన్ని రాయితీలు ఇస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్,జిల్లా కమిటీ సభ్యులు ముక్కునూరు ఉపేందర్,నరేందర్, మండల నాయకులు యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెండు నెలలుగా జీతం లేక ఇబ్బందులు - వెంటనే చెల్లించాలని డిమాండ్



హనుమకొండ బ్యూరో/ధర్మసాగర్ నవంబర్ (నమస్తే హైదరాబాద్):నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్హెచ్ఎం) కింద కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సెప్టెంబర్, అక్టోబర్ నెలల రెండు నెలల వేతనాలు అందక కుటుంబాలు క్లేశాల్లో కూరుకుపోయాయని జేఏసీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాదు%ా% ఏడు నెలల పిఆర్సీ బకాయిలు కూడా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు.

తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ కోటి వద్ద మహా ధర్నా నిర్వహించనున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎన్హెచ్ఎం 78 క్యాడర్ల ఉద్యోగులు మహా ధర్నాకు హాజరవుతారని తెలిపారు. ధర్మసాగర్ మండలంలో ధర్నాకు వెళ్లే ముందు మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. వేతనాలు, పిఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు, ఇతర పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ కాలభైరవ దేవాలయం లో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు





**ఉప్పల్, నవంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ హెచ్ఎండిఏ బాగాయత్ లోని లో కాలభైరవ దేవాలయం లో గురువారం అమావాస్య సందర్భంగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మొక్కుకున్నారు. కన్నయ పంతులు ఆధ్వర్యంలో కాలభైరవ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిగాయి.ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ,ఈగ సంతోష్ స్వప్న ముదిరాజ్ ,వినోద్ రెడ్డి ,బొమ్మల సుధాకర్ ,లింగంపల్లి రామకృష్ణ,రాజు ,అలుగుల అనీల్ కుమార్ జనగాం రామకృష్ణ, కన్నమైన నరేష్, బజారు నవీన్ గౌడ్,,బొడిగే మల్లేష్ కురుమ, అన్వార్ పాషా,మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లో కొత్తగా మద్యం దుకాణం ఏర్పాటు చెయ్యొద్దు..!

## సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేసిన ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు






**ఉప్పల్, నవంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండిఎ లేఔట్ లో కొత్తగా మద్యం దుకాణం ప్రారంభిస్తున్నారని తెలిసి స్థానికంగా నివసించే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని స్థానికులు, భగాయత్ వాసులు తీవ్ర ఆందోళనకు గురవుతున్న సందర్భంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి ,సభ్యులు

గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మా రెడ్డి, సంబంధిత మేడ్చల్ %ు% మల్కాజ్గిరి ఎక్స్ఛేంజ్ సూపర్డెంట్ కే.నవీన్ కుమార్ , ఉప్పల్ ఎక్సేంజ్ సీఐ బి.ఓంకార్ , ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు లను కలిసి మద్యం దుకాణం ఏర్పాటు చేయవద్దంటూ వినతి పత్రాలను అందజేశారు. పెట్టదలచిన స్థలం దగ్గర, ఒకవైపు స్వయంభు కాలభైరవుని దేవాలయం ఉంటుందని, నిత్యం భక్తులు దర్శనార్థం వస్తూ ఉంటారని, మరోవైపు 8 ఎకరాల పార్క్ ఉంటుందని ఉదయం, సాయంత్రం పెద్దలు, మహిళలు, వాకింగ్ చేస్తూ ఉంటారని అధికారులకు వివరించారు. అదేవిధంగా చిన్న పిల్లలు పార్కులో ఆడుకుంటూ ఉంటారు. ఇంకోవైపు స్వామీజీలు వచ్చి వెళ్తూ ఉండే సృజనాలయ (ఐ ఫోకస్) వ్యవస్థ కార్యాలయం ఉందని తెలిపారు. లేఔట్ లో మద్యం దుకాణం ప్రారంభిస్తే ఆకతాయిలు తాగి లేఔట్ లో రోడ్లపై మద్యం సీసాలతో విచ్చలవిడిగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడతారని, ముందే లేఔట్ లో రోడ్లపై వీధి దీపాలు సరిగ్గా లేక రాత్రిపూట మహిళలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మద్యం దుకాణం లాంటివి ప్రారంభిస్తే అసాంఘిక కార్యక్రమాలకు లేఅవుట్ అడ్డగా మారుతుందని వివరిస్తూ... ఇంతకుముందు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఔట్ లో మద్యం దుకాణం, ఓయో రూమ్స్, హాస్టల్స్ లాంటివి పెట్టకూడదని తీర్మానించడం జరిగిందని అధికారులకు వివరించారు. వీటన్నిటిని గమనించి ఎట్టి పరిస్థితుల్లో మద్యం దుకాణం ప్రారంభించకూడదని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఫోకస్ ముఖ్య గురువులు వాసుదేవ శర్మ , దేవరుప్పల శ్రీహరి , బంగ్లా శ్రీనివాస్ రెడ్డి ,వక్కంటి శ్రీనివాస్ రావు , చంద్రశేఖర్ రెడ్డి , చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శివ శంకర మహామాయి దేవాలయంలో ఘనంగా విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ





**ఉప్పల్, నవంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని శ్రీ శివ శంకర మహామాయి దేవాలయం లో కార్తీక మాస అమావాస్య సందర్భంగా అమ్మవారి విశేష పూజలు, అన్న ప్రసాద వితరణ జరిగింది,ఈ కార్యక్రమం లో దేవాలయ సభ్యులు ఉప్పాజి బలవంత చారి,రాజగోపాల చారి, శ్రీనివాస్,మధు, పవన్,చోల్లేటి పురుషోత్తం,శ్రీధర చారి పాలేర్ల గోపి,సతీష్,హరి ప్రసాద్ గుప్తా,బండి రాజు,శ్రీనివాస్,పిల్లి నాగరాజు,పూడూర్ కృష్ణ రెడ్డి,పాలకూర్న శ్రీనివాస్,ప్రవీణ్,కృష్ణ రెడ్డి,జగన్,జ్ఞానేశ్వర్, నవీన్,ముదుగొండ రావి,శ్రీనివాస్,గుండాల అనిల్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి,నర్సింహా చారి,తీగ విట్టల్ రావు,నర్సింగ్ రావు,తురాయి దాస్,మహేష్,జగన్,బిక్షపతి,రామ్ ప్రకాష్,గోపి చారి,పసుపు నేటి రమేష్,వెంకటయ్య,కుమార్,భాస్కర్,చారి,బూతుకూరి సాయి కుమార్ గౌడ్,నవీన్ గౌడ్,గురువయ్య గౌడ్, పాపయ్యగౌడ్,రాజు,సందీప్,మహేష్ కుమార్,భవాని శంకర్,లక్ష్మణ్,సంతోష్ కుమార్,బంటి,శ్రీను,శ్రీనివాస్ గౌడ్,గణేష్ గౌడ్,యదిగౌడ్,వెంకటేష్,తదితర భక్తులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికునికి తీవ్ర గాయాలు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్ ):**దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన బుసిగంపల వెంకన్న సన్నాఫ్ అబ్బయ్య రోజువారీ వృత్తి లో భాగంగా గురువారం ఉదయం 7:30 నిమిషాలకు తాడి చెట్టు ఎక్కి కల్లు గీస్తున్న క్రమంలో కాలుజారి కింద పడడం జరిగింది.తోటి గీతా కార్మికులు కుటుంబ సభ్యులు కలిసి జనగాం జిల్లా ఏరియా ఆసుపత్రికి తీసుకువచ్చారు. విషయం తెలవగానే కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య వారిని పరామర్శిస్తూ వారి ఆరోగ్య పరిస్థితి డాక్టర్ అడిగి తెలుసుకోవడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు గాని హనుమకొండ గాని తీసుకవెళ్ళండి అని డాక్టర్లు సూచించడం జరిగింది. వారితోపాటు మండల అధ్యక్షులు పరిధుల భాస్కర్ , కార్యదర్శి యూ ప్రభాకర్, జిల్లా కమిటీ సభ్యులు బాల్నే కార్తీక్ ,టిసిఎస్ అధ్యక్షులు బస్వ సోమయ్య, బండమీది వెంకన్న, తీగల మురళి ,అంబటి మహేష్, బుషగంపల నరేష్ , బుషిగంపల వెంకన్న భార్య విజయ.

# నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో ఘనవిజయం సాధించిన బిఎంఎస్ ప్యానల్ ను సత్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎన్. వి. ఎస్. ఎస్. ప్రభాకర్

## పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ





**ఉప్పల్, నవంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో కార్మిక సంఘం ఎన్నికల్లో బి ఆర్ టి యు యూనియన్ పై11 ఓట్ల తేడాతో బిఎంఎస్ విజయం సాధించిన సందర్భంగా గురువారం ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపొందిన బిఎంఎస్ సభ్యులకుకమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. గెలుపొందిన అడ్వైజర్, చెన్నకేశవరావు , అధ్యక్షులు ఏ. రాము, జనరల్ సెక్రెటరీ డి. కోటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ ఎం. దశరథ్, వై. శ్రీనివాస్, పి. సంపత్, డి. యాదగిరి, పి. హరి ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ ఎం చంద్రమౌళి, జె. ప్రకాష్ కె రామాంజనేయులు, బి. కొమురయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి. వాసుదేవులు, ఏం. ఆగయ్య, టి. బాలరాజు కె. శంకర్ జి. ప్రవీణ్ కుమార్, ట్రెజరస్ ఈ. మహేష్, పి. వెంకటేశం కమిటీ మెంబర్స్ ఆర్. యాదగిరి, ఎస్సీ భారీ, డి. ఉమేష్ శ్వర్, మహిళా సెక్రెటరీ కె. అనురాధ, సి.రమ, జి. మహేశ్వరి, పి. సుశీల, ఎం. శ్యామల, కృష్ణకుమారి, కే. నాగమణి ప్యానల్ గెలుపొందారు. వారిని మాజీ ఎమ్మెల్యే ఎన్విఎస్ ప్రభాకర్ ఘనంగా సత్కరించారు. జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ బాలచందర్ గారు ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ పెద్ద ఎత్తున నిర్వహించారు.


# ఈ నెల 28వ తేదీ నుండి అమ్మవారి చీరల బహిరంగ వేలం: ఆలయ ఈవో పెద్ది గారి శ్రీకాంత్


## -5 శుక్రవారాలు ఆలయ ప్రాంగణంలో వేలం జరుగుతుంది



**ఉప్పల్, నవంబర్ 20( నమస్తే హైదరాబాద్)** ఉప్పల్ లోని వెలుగు గుట్ట శ్రీ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో ఈ నెల 28వ తేదీ నుండి డిసెంబర్ 26వ తేదీ వరకు ప్రతి శుక్రవారం అమ్మవారి చీరల బహిరంగ వేలం వేయనున్నట్లు దేవాలయం కార్య నిర్వహణ అధికారి పెద్ది గారి శ్రీకాంత్ ఒక ప్రకటన లో తెలిపారు. శ్రీ దుర్గాదేవి అమ్మవారికి అలంకరించి తీసినవి మరియు కానుకలుగా వచ్చిన చీరెలను వేలం వేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల28 వ తేదీ శుక్రవారం, డిసెంబర్ నెల 5 వ తేదీ శుక్రవారం,12 వ తేదీ శుక్రవారం, 19 వ తేదీ శుక్రవారం 26 వ తేదీ శు క్రవారం (5 శుక్రవారం వారాలు) ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం ద్వారా దేవస్థాన ప్రాంగణములో విక్రయించుటకై నిర్ణయించినట్లు ఈవో పెద్ది గారి శ్రీకాంత్ పేర్కొన్నారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని దేవాలయ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వేలం షరతులు వేలం సమయమందు చదివి వినిపించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాల కోసం శ్రీకాంత్ పెద్దిగారి ఆలయ కార్యనిర్వహణాధికారి ఫోన్ నెంబర్ 9912490641లో సంప్రదించాలన్నారు.

# అమావాస్య సందర్భంగా ఆలయాల్లో పూజలు నిర్వహించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, నవంబర్ 20 ( నమస్తే హైదరాబాద్):** అమావాస్య సందర్భంగా ఉప్పల్ రింగ్ రోడ్డు వద్ద బాల ఆంజనేయ స్వామి, ఉప్పల్ బాగాయత్ లోని కాల భైరవ స్వామి ఆలయాలలో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అమావాస్య రోజు నిర్వహించే పూజలు ప్రజలకు మంచిని చేకూరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాసిడ్ ట్యాంకర్ ను ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు



జడ్చర్ల మండలం మాచారం సమీపంలో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు యాసిడ్ ట్యాంకర్ ను ఢీ కొట్టింది. గురువారం తెల్లవారు జామున ఈ ప్రమాదం చోటుచేసుకుంది. జాతీయ రహదారి (ఎన్ హెచ్) 44 పై చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో ప్రయాణికులకు ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు తెలిపారు. వివరాల్లోకి వెళితే..చిత్తూరు నుంచి హైదరాబాద్ వస్తున్న ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి ముందు వెళుతున్న యాసిడ్ ట్యాంకర్ ను ఢీకొట్టింది. దీంతో ట్యాంకర్ లో నుంచి భారీగా పొగలు వెలువడ్డాయి. జడ్చర్ల మండలం మాచారం దగ్గర 44వ జాతీయ రహదారి ఫ్లై ఓవర్?పై ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో బస్సులో 26 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.వెంటనే బస్సు కిటికీలు పగలగొట్టుకుని బయటపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని నీళ్లతో పొగలను అదుపులోకి తీసుకు వచ్చారు. ఈ ఘటనలో ప్రయాణికులు ఎవరికీ ఏం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. డ్రైవర్ అతి వేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు.

# మహిళలపై హింస, అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన

మహిళలపై హింస ప్రపంచవ్యాప్తంగా అత్యంత తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనగా కొనసాగుతోందని, ఈ సమస్య పరిష్కారంలో గత రెండు దశాబ్దాలుగా చెప్పుకోదగ్గ పురోగతి లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్వో) ఆందోళన వ్యక్తం చేసింది. నవంబర్ 25న అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విడుదల చేసిన నివేదికలో అనేక దిగ్భ్రాంతికర విషయాలను వెల్లడించింది.గడిచిన 12 నెలల్లో ప్రపంచవ్యాప్తంగా 31.6 కోట్ల మంది మహిళలు, 1.25 కోట్ల మంది కౌమార బాలికలు లైంగిక హింసకు గురయ్యారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒకరు (దాదాపు 84 కోట్ల మంది) తమ జీవితకాలంలో భాగస్వామి ద్వారా గానీ, ఇతరుల వల్ల గానీ హింసను ఎదుర్కొన్నారని, 2000 సంవత్సరం నుంచి ఈ సంఖ్యలో పెద్దగా మార్పు లేదని నివేదిక పేర్కొంది.15-19 ఏళ్ల వయసున్న బాలికల్లో 16 శాతం మంది (1.25 కోట్లు) తమ భాగస్వామి చేతిలో శారీరక లేదా లైంగిక హింసకు గురైనట్లు తేలింది. భాగస్వామి ద్వారా జరిగే హింసను తగ్గించడంలో పురోగతి చాలా నెమ్మదిగా ఉందని, గత 20 ఏళ్లలో ఏటా కేవలం 0.2 శాతం మాత్రమే తగ్గిందని డబ్ల్యూహెచ్వో తెలిపింది. భాగస్వాములు కాకుండా ఇతరుల వల్ల 15 ఏళ్ల వయసు నుంచి 26.3 కోట్ల మంది మహిళలు లైంగిక హింసకు గురయ్యారని, అయితే సామాజిక అపవాదు, భయం కారణంగా కొందరు వెల్లడించరని, దాని వల్ల ఈ సంఖ్య ఇంకా ఎక్కువే ఉండవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు."మహిళలపై హింస మానవాళి ఎదుర్కొంటున్న పురాతన, విస్తృతమైన అన్యాయాలలో ఒకటి. అయినా దీనిపై చర్యలు చాలా తక్కువగా ఉన్నాయి. జనాభాలో సగం మంది భయంతో జీవిస్తున్న ఏ సమాజాన్నీ సురక్షితమైనదిగా పిలవలేం" అని డబ్ల్యూహెచ్వో డైరెక్టర్-జనరల్ డాక్టర్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ ఆవేదన వ్యక్తం చేశారు.

# ధరల పట్టికను ఏర్పాటు చేయాలి..



**నమస్తే హైదరాబాద్ :** మండల కేంద్రమైనవలేటివారిపాలెం లో ఉన్న హరిత పుత్ర వెజిటల్ అండ్ మిల్లెట్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ షాప్ లో మండల వ్యవసాయ అధికారి కేవిశేషా రెడ్డి గురువారం ఆకస్మితిక తనిఖీనిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా ఓ ఫారం సరిగ్గా లేని అనుమతిలేని గోదాములో ఉంచిన మూడు కంపెనీల 36.09 మెట్రిక్ టన్నుల డి.ఏ.పి, అమ్మోనియం సల్ఫేట్, యూరియా , ఎస్.ఎస్ పి సంబంధించి రూ.4,25,480 ల విలువ గల ఎరువులను నిలుపుదల చేసారు. మండలంలోని ఆయా ఎరువుల దుకాణధారులకు ఎరువుల , పురుగుమందుల కు సంబంధించిన ధరల పట్టికను ఏరోజుకారోజుక దుకాణంలో ప్రదర్శించవల్సిందిగా సూచించారు., ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్ లను రద్దుచేసి చట్టప్రకారం చర్యలకు సిఫార్సు చేస్తాము అని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు సెయింట్ మార్క్స్ స్కూల్ విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందనలు తెలిపిన.. సెయింట్ మార్క్ స్కూల్ అధినేత ఎం జయ కుమార్




**నమస్తే హైదరాబాద్ :** కందుకూరులో జరిగిన 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అండర్-14 మరియు అండర్-17 బాయ్స్ %డ%గర్ల్స్ రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్ టి ఆర్ ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ నందు నిర్వహించబడినవి.

ఈ సెలక్షన్స్ లో పామూరు పట్టణానికి చెందిన స్థానిక సెయింట్ మార్క్స్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. షేక్ దావూద్ ఇస్మాయిల్ అండర్- 17, షేక్ ఆయేషాతస్లీమ్ అండర్ -14 రాష్ట్రస్థాయి పోటీలకు ప్రకాశం జిల్లా టీంకు ఎంపిక కావడం జరిగింది. ఈ విద్యార్థులను పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాకినేని శ్రీనివాసరావు అభినందించారు. క్రీడాకారులకు నైపుణ్యం, సాధన, క్రీడా స్ఫూర్తి మరియు అంకిత భావం కలిగి ఉండాలని సూచించారు. పట్టణాలకే పరిమితమైన ఈ బాస్కెట్ బాల్ గేమ్ గ్రామీణ ప్రాంతమైన పామూరు లాంటి ప్రాంతం నుండి రాష్ట్రస్థాయికి విద్యార్థులు ఎంపిక కావటం గొప్ప విషయమని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల మేనేజ్మెంట్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ %డ% కరస్పాండెంట్ యం.జయ కుమార్ మరియు బాస్కెబాల్ ట్రైనర్స్ పాల్గొన్నారు.



**నమస్తే హైదరాబాద్ :** గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన ముఖ్య అతిధి గా కోటప్రోలు కృష్ణ ఏలూరు జిల్లా బి.జే.పీ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ మాట్లాడుతూ విద్యార్ధి దశనుండి మానవుని జీవన మనుగడకు పూర్వికులు, అవలంభించిన పద్ధతులు,జీవన సరళి,మనకు విద్యా, జీవన వికాసానికి, ఎన్నో రకాలుగానూ,జ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి,ఉన్నతంగా జీవించటానికి,ఎంతో దోహదపడుతుందని,ప్రపంచ దేశాలలో అన్ని రకాల భాషలో గ్రంధాలయ సంస్థలుమేధావులు వారి ప్రయోగాలు అన్నీ కూడా విపులంగా వివరించి పుస్తకాల రూపేణా ప్రజలకు తెలియజేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని,సామాన్య మానవుడు నుండి,నాయకులు,అత్యాత్మిక,ప్రయోగాత్మక విషయాలు, విపులముగా తెలుసుకోవటానికి గ్రంధాలయాలు ప్రముఖ పాత్ర పోషిస్తూన్నాయని కోటప్రోలు కృష్ణ అన్నారు. సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ

ముదినేపల్లిలొ గ్రంథాలయ వారోత్సవాలకు అనూహ్య స్పందన లభించిందని సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ అన్నారు. 58వ గ్రంథాలయ వారోత్సవాలు ముదినేపల్లి గ్రేడ్-3 శాఖ గ్రంధాలయంలో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారం రోజులపాటు పాఠశాల విద్యార్థులు , మహిళలు వివిధ కార్యక్రమాల ద్వారా పోటీల్లో పాల్గొనడం , వివిధ రంగాలకు చెందిన వ్యక్తుల సందేశాలు ఉత్తేజానిచ్చాయన్నారు. క్రమం తప్పకుండా వారోత్సవాల్లో పాల్గొని పోటీల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు , బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ ఎం శ్రీదేవి , బిజెపి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , గణిత ఉపాధ్యాయులు కొత్తూరు సుబ్బయ్య , ఉపసర్పంచ్ ఈడే సుధాకర్ , బిజెపి మండలపార్టీ అధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి , మీసాల సత్యనారాయణ , మొవ్వ ఫణి , జడ్పీ ఉన్నత పాఠశాల , గౌతమ్ , ఇండోసాక్సన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక..

## ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వర రావు

**నమస్తే హైదరాబాద్ :** పేదల సొంతింటి కలలు నిజం చేయటంలో భాగంగా, కూటమి ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేసి, ఇళ్లు మంజూరు చేస్తోందని ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావుఅన్నారు.

అర్బన్ పరిధిలో 417 మందికి ప్రభుత్వం తరఫున ఇళ్లు మంజూరు కాగా, అందుకు సంబంధించిన సాంక్షన్ ఉత్తర్వులనుఆయన స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. పట్టణంలోని బృందావనం, కోటారెడ్డి నగర్ 1,2 సచివాలయాల పరిధిలో గురువారం జరిగిన కార్యక్రమానికిఆయన హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ కే. అనూష, హౌసింగ్ ఈఈ మాధవరావు, డి ఈ నారాయణ, తహసిల్దార్ లావణ్యతో కలిసి లబ్ధిదారులకు అనుమతి పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వంలో పేదల కోసం టిడ్కో ఇళ్లను కట్టించిన సంగతిని గుర్తు చేశారు. కందుకూరు పట్టణంలో 1400 కుటుంబాలు, టిడ్కో ఇళ్లల్లో కాపురం ఉంటున్నారని చెప్పారు. తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కనీసం 10% పనులు పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. ఊరికి దూరంగా వాగులు, వంకల్లో ఇచ్చిన ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉన్నాయన్నారు. వైసిపి హయాంలో నిర్మించిన కాలనీ ఇళ్లకు బిల్లులు మధ్యలో ఆపేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని విమర్శించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోందని , సొంత స్థలాలు ఉండి ఇల్లు లేని వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో ఏవైనా సమస్యలు ఉంటే, వారికి అన్యాయం జరగకుండా రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు కలిసి పనిచేయాలని సూచించారు. సొంతగా స్థలాలు లేని వారికి పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు చొప్పున ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని తెలిపారు. అవసరమైతే ప్రైవేటు భూమిని కొనుగోలు చేసి ఇళ్ల స్థలాలు ఇస్తామని తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత చంద్రబాబు నాయుడు పాలనకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి సారథ్యంలో రాష్ట్రం అన్ని విధాలా వేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.ఈ ఇంటూరి సుబ్బారావు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర



విద్యాశాఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉన్నం వీరాస్వామి, ఉప్పుటూరి శ్రీనివాస్ రావు, కంద్రా మాల్యాద్రి, చదలవాడ కొండయ్య, కల్లూరి శైలజ, మహర్షి శ్రీను, చనమాల శ్రీధర్, గేరా నరేష్, దాసరి ప్రమోద్, శ్యామ్ పాలేటి కోటేశ్వరరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, గడ్డం మాలకొండయ్య, కూనం నరేంద్ర ముచ్చు వేణు, గుమ్మా శివ, వలేటి వెంకటేశ్వర్లు, వడ్లమూడి చెంచు నారాయణ, యోగేశ్వరరావు, మంచిరాజు మురళి, మేడ మల్లికార్జున, చుండూరి శ్రీను, సవిడిబోయిన వెంకటకృష్ణ, అత్తోట మాల్యాద్రి, మురారి శెట్టి వెంకట సుధీర్, కొత్తూరు వెంకట సుధాకర్, షేక్ రూబీ, జియావుద్దీన్, కొచ్చర్ల తనూజ్ కుమార్, పరుసు నాగేశ్వరరావు, నగర జయకృష్ణ ఆయా వార్డు అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# వృద్ధులకు నిత్యవసరాలు, బట్టలు పంపిణీ




**నమస్తే హైదరాబాద్ :** గుడ్లూరు మండల కేంద్రంలో యశ్వంత్ సాయి తేజ మెమోరియల్ ట్రస్టు నిర్వాహకులు అద్దంకి అజయ్ బాబు తనయుడు యశ్వంత్ సాయి తేజ నాలుగవ వర్ధంతిని పురస్కరించుకొని నివాసం వద్ద ఏర్పాటు చేసిన వర్ధంతి సభలో అజయ్ బాబు బంధువులు,మిత్రులు పాల్గొని యశ్వంత్ సాయి తేజకి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంనకు వచ్చిన పెద్దలు మాట్లాడుతూ చేతికి వచ్చిన కుమారుడు చనిపోయిన కష్టకాలంలో కృంగిపోకుండా నలుగురికి చేయూతనివ్వాలని దృఢ సంకల్పంతో అజయ్ బాబు ప్రతి ఏటా తన కుమారుని యొక్క జయంతి సందర్భంగా అనాధ ఆశ్రమాలలో అన్నదానాలు, వర్ధంతి సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు బట్టలు, కొంతమంది మహిళలకు చీరలు,వృద్ధులకు దుప్పట్లు అలాగే పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందిస్తున్నారు.,పదవ తరగతి పరీక్షలలోఅత్యున్నతమైనటువంటి మార్క్ లు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించటం ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు అని తెలియ చేసారు. ట్రస్టు నిర్వాహకులు అజయ్ బాబు మాట్లాడుతూ మా కుమారుని జ్ఞాపకార్థం నేను ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా మా ట్రస్ట్ సభ్యుల సహకారంతో, మరియు మా కుటుంబ సభ్యుల సహకారం తో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయగలుగుతున్నానని తెలియచేసారు., ఈ కార్యక్రమంలో అభ్యుదయ స్కూల్ హెడ్ మాస్టర్ పి. కాలగా రెడ్డి అలాగే ఏసుబాబు ఆ స్కూల్ ఉపాధ్యాయుడు ఈనాడు పత్రిక విలేఖరి భరద్వాజ , దామా వెంకటేశ్వర్లు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉన్న%శీ%.వెంకటేశ్వర్లు రావూరి వేణుగోపాల్, మేకల మాల్యాద్రి, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు జొన్నలగడ్డ. రమణమ్మ,ఎయిర్టెల్ చిన్న, స్కంద పురి జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుర్రం ఆదినారాయణ, సభ్యులు సుదర్శి నాగేశ్వరరావు, బోయల్ల మురళి, ఐఆర్టీలు శరత్, వెంకటేశ్వర్లు , అజయ్ బాబు బంధుమిత్రులు, అభ్యుదయ స్కూల్ టీచర్స్,స్కూలు విద్యార్థిని విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా గుడ్లూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి భాదీరుల స్కూలు లో చదువుతున్న 20 మంది విద్యార్థిని విద్యార్థులకు నూతన వస్త్రాలను మరియు 25 మంది మహిళలకు చీరలు 25 వృద్ధులకు దుప్పట్లు అలాగే 25 పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ ట్రస్ట్ తరపున నిర్వహించిన ఈ కార్యక్రమముకు సహకరించిన దాతలు అందరికి మరియు ఈ కార్యక్రమముకు విచ్చేసి ఈ కార్యక్రమమును జయప్రదము చేసిన అందరికి "యశ్వంత్ సాయితేజ మెమోరియల్ ట్రస్ట్" తరపున అద్దంకి అజయ్ బాబు హృదయపూర్వక ధన్యవాదములను తెలియజేసారు.

## విజ్ఞానాన్నిపెంపొందించుకోవాలి..



**నమస్తే హైదరాబాద్ :** గ్రంథాలయ వారోత్సవాలలోభాగంగా 7 వ రోజు వారోత్సవాలు గురువారంముగిశాయి.ఈ సందర్భంగా వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు ముఖ్య అతిథులుగా జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం నరసింహమూర్తి , రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దండోరా దాసు, రిటైర్డ్ హెడ్మాస్టర్ జి వెంకట శేషగిరిరావు విద్యార్థులకు బహుమతులను అంద జేశారు.మంచి విజ్ఞాన దాయకమైన పుస్తకాలు గ్రంథ ఆలయంలో లభిస్తాయని వాటిని విద్యార్థులు అందరూ చదవాలని పుస్తకాలు కొనలేని వారికి సదుపాయంగా ప్రభుత్వం పుస్తక బాండాగారాలను నెలకొల్పినారని ఇక్కడ పుస్తకాలు ఉచితముగా చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని చెప్పారు. జ్ఞానమే కాకుండా వినయం విధేయత క్రమశిక్షణ మొదలగు అంశములు గ్రంధాల వలన తెలుసుకోవచ్చు నని విద్యార్థులు గ్రంధాలయాలు ఉపయోగించుకోవాలని అన్నారు.విజేతలైన విద్యార్థులకుగ్రంథపాలకురాలు పి.నాగ రజిని బహుమతులను అందజేశామని చెప్పారు.

## లబ్ధిదారుల జాబితా నుంచి 7 లక్షల మంది రైతులను తొలిగించారు



**నమస్తే హైదరాబాద్ :** అబద్ధాలు, క్రెడిట్ చోరీలతో తనను తాను మేధావిలా మార్కెటింగ్ చేసుకోవడం తప్ప, రైతులకు మేలు చేయాలన్న ఆలోచన చంద్రబాబుకి లేదని ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కురసాల కన్నబాబు స్పష్టం చేశారు. తాడేపల్లిలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కన్నబాబు.. వైయస్ఆర్ కడప జిల్లాలో రెండో విడత అన్నదాత సుఖీభవ నగదు జమ సందర్భంగా చంద్రబాబు చెప్పిన అబద్ధాలపై మండిపడ్డారు. ఈ ఒక్క పథకం ద్వారా రెండేళ్లలో రైతులకు దాదాపు రూ. 17 వేల కోట్లు మోసం చేశాడని వివరించారు. ఏకంగా 7 లక్షల మంది రైతులను లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించి వెన్నుపోటు పొడిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో కేంద్రం ఇచ్చే నిధులతో సంబంధం లేకుండానే అన్నదాత సుఖీభవ కింద ఒక్కో రైతుకి ఏడాదికి రూ. 20 వేలు పెట్టుబడి సాయం అందిస్తానని నమ్మించి తీరా గెలిచాక రెండేళ్లలో కేవలం రూ.10 వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకున్నాడని ధ్వజమెత్తారు. ఈ ప్రభుత్వం కౌలు రైతులను అసలు రైతులుగానే గుర్తించడం లేదని, ఏడాదిన్నర కూటమి పాలనలో వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఒక్క కుటుంబాన్ని కూడా ఆదుకున్న పాపాన పోలేదని చెప్పారు. పథకంలో 7 లక్షల మంది రైతులు ఎందుకు తగ్గిపోయారో చెప్పాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎప్స్టీన్ సీక్రెట్ ఫైల్స్ విడుదలకు ట్రంప్ సైన్

**నమస్తే హైదరాబాద్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెక్స్ కుంభకోణంలో ఇరుక్కున్న ఆర్థికవేత్త జెఫ్రీ ఎప్స్టీన్ ఫైల్స్‌ను బహిరంగం చేసే బిల్లుపై సంతకం చేశారు. ఈ 'ఎప్స్టీన్ ఫైల్స్ ట్రాన్స్పరెన్సీ యాక్ట్' ప్రకారం, న్యాయశాఖ 30 రోజుల్లోగా ఎప్స్టీన్‌కు సంబంధించిన అన్ని ఫైల్స్‌ను, అతని అనుమానాస్పద మరణంపై దర్యాప్తు వివరాలను విడుదల చేయాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ట్రంప్, డెమొక్రాట్లకు ఎప్స్టీన్‌తో ఉన్న సంబంధాలపై నిజాలు త్వరలో బయటపడతాయని హెచ్చరించారు. ఈ బిల్లు ప్రతినిధుల సభలో 427-1 ఓట్లతో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది.



# మూతబడిన కెనరా బ్యాంక్ ఏటీఎం సెంటర్

## డబ్బులు కోసం ఇబ్బందులు పడుతున్న ఖాతాదారులు



**నమస్తే హైదరాబాద్ :** గుడ్లూరు మండల కేంద్రంలో ఉన్న ప్రతిష్టాత్మక బ్యాంకు వ్యాపార సంస్థ కెనరా బ్యాంకు గుడ్లూరు శాఖ ఖాతాదారులు బ్యాంకు ఏటీఎం సేవలు గత మూడు నెలల నుంచి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు అనుభవిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్యాంకులో చెల్లింపులు చేయాలంటే అన్ని క్యాస్ రూపాన చేయవలసి వస్తుందని అందుకు అవసరమైన నగదు కోసం కందుకూరు, కావలి ఏటీఎం సెంటర్ల పై ఆధార పడవలసిన అవసరం ఏర్పడుతుందని ప్రతిసారి కావలి పోవాలంటే 28 కిలోమీటర్లు, కందుకూరుకు వెళ్ళాలంటే 17 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉందని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ఖాతాదారుల నుంచి ఏటీఎం చార్జీలు, డెబిట్ ,క్రెడిట్ కార్డ్ చార్జీలు బ్యాంకు సర్వీసుల పేరుతో దోపిడీ చేస్తూ సేవల విషయానికొస్తే కనీసం ఏటీఎం సేవలను అందుబాటులోకి తీసుకురానటువంటి బ్యాంకు మేనేజర్ గుడ్లూరు శాఖ వారి ఆంతర్యం ఏమిటో బోధపడటం లేదని ఖాతాదారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బ్యాంకు మేనేజర్ స్పందించి తమ బ్యాంకు ఖాతాదారులకు ఏటీఎం సేవలు అందుబాటులోకి తీసుకురావాలని, ఎనీ టైం మనీ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# సరదాగా బోటు నడిపిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** గృహ , పట్టణ వ్యవహారాల కమిటీ టూర్ లో భాగంగా లక్షద్వీప్ లో సముద్రంలో కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి సరదాగా బోటును నడిపారు . ఈ సందర్భంగా లక్షద్వీప్ లో వారికి ఇతర సహచర సభ్యులకు ఘనంగా, సాంప్రదాయకంగా స్వాగతం పలికారు.

# వ్యవసాయ శాఖ కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన.. కనిగిరి ఏ ఎమ్ సి చైర్మన్ యారవ రమ శ్రీనివాస్



**నమస్తే హైదరాబాద్ :** విజయవాడలో వ్యవసాయ శాఖ కమిషనర్ ని వారి కార్యాలయం లో కనిగిరి ఏఎంసీ ఛైర్మన్ యారవ రమా శ్రీనివాసు గురు వారం మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు ఏఎంసీ ఛైర్మన్ రాచగొర్ల వెంకట్రావు మరియు నంద్యాల,పాణ్యం, మంగళగిరి,ఇతర మార్కెట్ కమిటీ చైర్మన్లు పాల్గొన్నారు

# ఛత్తీస్‌గఢ్‌కు మావోయిస్టు హిడ్మా మృతదేహం తరలింపు



అల్లూరి సీతారామరాజు జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు హిడ్మా మృతదేహాన్ని ఛత్తీస్‌గఢ్‌కు తరలించారు. రంపచోడవరం ఏరియా ఆసుపత్రిలో బుధవారం రాత్రి హిడ్మా మృతదేహానికి పోస్టుమార్టం పూర్తి చేశారు. అనంతరం హిడ్మా, అతని భార్య రాజక్క మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అప్పగించారు. ఈ నెల 18న మారేడుమిల్లి సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా పనిచేస్తున్న హిడ్మా మృతి చెందిన విషయం తెలిసిందే. 18, 19 తేదీల్లో రెండు దఫాలుగా జరిగిన ఎదురుకాల్పుల్లో మొత్తం పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మరణించారు. వీరిలో ఇప్పటివరకు హిడ్మా సహా ఆరుగురి మృతదేహాలకు పోస్టుమార్టం పూర్తి చేసి బంధువులకు అప్పగించారు. మిగిలిన ఏడు మృతదేహాలకు పోస్టుమార్టం ప్రక్రియ కొనసాగుతోంది.హిడ్మా అంత్యక్రియలను ఆయన సోదరుడు, ఇతర కుటుంబ సభ్యుల సమక్షంలో స్వగ్రామమైన ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పువ్వర్తిలో (భద్రాచలంకు సమీపంలో ఉంటుంది) నిర్వహించనున్నారు.

# బాధ్యత మరిచిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు



**నమస్తే హైదరాబాద్ :** :గ్రంథ పాలకుని నిర్వాకంతో విద్యార్థులు రోడ్డున పడ్డ సంఘటన మండల కేంద్రమైన గుడ్లూరులో గురువారం జరిగింది.పిల్లల్ని పాఠశాలలకు పంపించేది చదువుకోవడానికా లేక గంధపాలకుడు చెప్పిన పనులు చేయడానికా అని విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడుతున్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు నిర్వహించుకోవాలి. దానికి ఎవరు వ్యతిరేకం కాదు. వేడుకలు త్వరగా ముగించి పాఠశాల విద్యార్థులను వారి పాఠశాలలు వదిలే సమయానికి విద్యార్థులను పంపిస్తే ఎవరూ ఆక్షేపణ చేయరు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఇక్కడ ఉంచుకోవడం వల్ల ఉదయం 8 గంటలకు టిఫిన్ చేసి పాఠశాలకు వచ్చిన విద్యార్థులు ఒంటిగంట వరకు ఎలా ఉండగలరు. చిన్నపిల్లలు అన్న ఆలోచన కూడా లేకుండా వీరు వేడుకలు నిర్వహించారు. గుడ్ షెఫర్డ్ స్కూల్ కు చెందిన ఒక విద్యార్థి తల్లి భోజనం తీసుకువచ్చి తమ విద్యార్థి తమకుమాతే ఎక్కడికి వెళ్లిందని ఆరా తీయగా ఈ విధంగా చెప్పడంతో ఒంటిగంటైనా పంపించలేదని ఆమె ఆందోళన వ్యక్తం చేయడంతో ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు వారి పిల్లలను తీసుకెళ్లారు. అనంతరం విద్యార్థులను వదిలిపెట్టారు. అక్కడి నుంచి అర కిలోమీటర్ దూరం వరకు విద్యార్థులు నడిచి వెళ్లాల్సి ఉంటుంది కనీసం విద్యార్థులను పాఠశాల నుంచి తీసుకొచ్చే సమయంలో గాని, గ్రంథాలయం నుంచి తిరిగి వెళ్లే సమయంలోగాని విద్యార్థుల వెంట ఆయాలు కానీ టీచర్లు కానీ వారి వెంట రావాల్సి ఉండగా అలా జరగలేదు. దీంతో విద్యార్థులు రోడ్డున వస్తుంటే మితిమీరిన వేగంతో వస్తున్న పలు వాహనాలు, ట్రాక్టర్లతో ప్రమాదం సంభవిస్తే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని సర్వత్ర ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులను తమ పాఠశాలకు పంపిస్తే గ్రంథ పాలకుడికి సహాయ సహకారాలు అందించేందుకు గ్రంథాలయ శాఖకు చెందిన పూరేటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఉన్నప్పటికీ ఆ వ్యక్తిని గ్రంథాలయంలో కూర్చోబెట్టి అక్కడికి వచ్చిన విద్యార్థులతో ఫోటోలు తీయిస్తూ ఒంటిగంట వరకు గ్రంథాలయంలో ఉంచడంతో విద్యార్థుల ఆకలి కేకలతో అల్లాడుతున్నారు. ఈ వ్యవహారం అంతా గ్రంథ పాలకుడు, ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాశాఖ అధికారి, గుడ్లూరు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సమక్షంలోనే జరిగింది.గ్రంథ పాలకుడు తనకేమీ సంబంధం లేదు గ్రంథాలయ వారోత్సవాల్లో



పాల్గొన్న పిల్లలను పంపమంటే అధిక శాతం మందిని పంపించారు దానికి నేనేం చేయగలను ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలే బాధ్యత వహించాలి.విద్యార్థులను గ్రంథాలయం వరకు తీసుకువచ్చి కార్యక్రమం ముగిసిన తరువాత తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాదే నాకేమీ సంబంధం లేదని గ్రంధపాలకుడు ప్రభాకర్ రెడ్డి చెప్పడంపై అక్కడున్న ఎంపీడీవో, ఎంఈఓ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు ఈ వ్యవహారం అంతా తనకు సంబంధం లేదని మాట్లాడడం కరెక్ట్ కాదని అలా ఎందుకు మాట్లాడుతున్నారని గ్రంథ పాలకుడిని ప్రశ్నించారు. అయినప్పటికీ గ్రంథ పాలకుడు నాకేమవుతుంది ఎవరు ఏం చేసుకున్నా నాకేం ఇబ్బంది లేదు ఇక్కడ నాకు సహకరించే వారు ఎవరూ లేరు అంతా నేనే చూసుకోవాలి లైబ్రరీ లో స్వీపర్ పని దగ్గర్నుంచి అంతే నేనే చూసుకోవాలి అంటూ వ్యాఖ్యానించాడు. ఆయా ఉంది కదా అంటే ఆయాకి జీతం ఎంత ఇస్తున్నారు రోజుకి 80 రూపాయల కూడా రావటం లేదు అని వారి దృష్టికి తెచ్చారు. జీతంతో పని ఏముంది ఆ జీతానికి ఇష్టపడే కదా ఆయాగా పనిచేస్తుంది ఇలా మాట్లాడడం కరెక్ట్ కాదని అధికారులు గ్రంథ పాలకునికి సూచించారు.. ఏదేమైనా గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడంలో గ్రంథ పాలకుడు వ్యవహరించిన తీరుపై సర్వత్ర మండిపడుతున్నారు. ఇలా మరోసారి జరగకుండా చూసుకోవాలని అధికారులు గ్రంథ పాలకుడిని ఆదేశించారు. అనంతరం వారోత్సవాలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందినవారికి బహుమతులనుఅందజేశారు.

# భక్తులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు..

## డాక్టర్ గద్దె ఏడుకొండలు





**నమస్తే హైదరాబాద్ :** పామూరు పట్టణంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో గురువారం డాక్టర్ గద్దె ఏడుకొండలు కుమారుడు డాక్టర్ గద్దె సాయి త్రినాధ్ పుట్టిన రోజు సందర్భంగా అయ్యప్ప స్వాములకు, శివ స్వాములకు, వెంకటేశ్వర స్వాములకు, ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు చిమట పట్టాభి స్వామి వేదమంత్రాలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ గద్దె ఏడుకొండలు దంపతులకు స్వామివారి తీర్థప్రసాదాలు, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ గుత్తి వెంకట రాజు మాట్లాడుతూ నిత్య అన్నదానం కార్యక్రమంలో భాగంగా నవంబర్ 20 వ తేదీ డాక్టర్ గద్దె ఏడుకొండలు కుటుంబ సభ్యుల సహాయ సహకారాలతో అన్నదానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ధారణ స్వాములందరు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్

మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం అక్రమాస్తుల కేసులో నాంపల్లి కోర్టుకు జగన్ హాజరైన తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లలో ఏ1గా ఉన్న జగన్, రూ.43 వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని దర్యాప్తు సంస్థలు నిర్ధారించాయని చెప్పారు. కోర్టుకు హాజరవుతూ భారీ ఊరేగింపులు, ర్యాలీలతో బలప్రదర్శన చేయడం సిగ్గుచేటని విమర్శించారు. "తప్పు చేసిన వారు చట్టం నుంచి ఎప్పటికీ తప్పించుకోలేరు" అని ఆయన సూచించారు.



# కోవూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు



**నమస్తే హైదరాబాద్ :** ,మండల పరిధిలోని కోవూరు గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామంలోని అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామంలో దోమల నివారణకు పాగింగ్ కార్యక్రమం కూడా చేపట్టారు. గ్రామస్తులు,ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సిహెచ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# మార్కాపురం పురపాలక సంఘ సచివాలయ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమమును ప్రారంభించిన మార్కాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీ నారాయణరావు



**నమస్తే హైదరాబాద్ :** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్, ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ గవర్నెన్స్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మార్కాపురం పురపాలక సంఘ పరిధిలోని పర్యావరణ కార్యదర్శులకు, సంక్షేమ కార్యదర్శకులకు ,మౌలిక సౌకర్యాల కార్యదర్శులకు, పారిశుధ్య మేస్త్రీలకు,మార్కాపురం పురపాలక సంఘ పరిధిలోని మెప్మా కార్యాలయ మీటింగ్ హాల్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు స్వచ్ఛ సర్వేక్షన్ వంటి అంశాలపై ఒక్కరోజు పూర్తిస్థాయి శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నుండి శిక్షకులుగా తిరుపతి రావు , హరీష్ ,ప్రకాశం జిల్లా సమన్వయకర్త డి కోటేశ్వరరావు, గోపి విజయవాడ నుండి వచ్చి శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమను మార్కాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీ %ణమా% నారాయణరావు , శిక్షణ తరగతులను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు తదుపరి సదరు ట్రయి...

# వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు



రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ, రైతుల సమయం వృథా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. దీనికి 73373 59375 నెంబర్?ను కేటాయించామని అన్నారు. ధాన్యం అమ్మదలచిన రైతులు ఈ నెంబర్?కు హాయ్ అని సందేశం పంపగానే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రత్యేక వాయిన్?తో సేవల వినియోగంపై మార్గదర్శకం చేస్తుందని తెలిపారు.
రైతు మొదట తన ఆధార్ నెంబర్ నమోదు చేసిన తరువాత తన పేరును ధృవీకరించాల్సి ఉంటుందని, అనంతరం ధాన్యం అమ్మదలచిన కొనుగోలు కేంద్రం పేరును ఎంచుకోవాల్సి ఉంటుందని మంత్రి వెల్లడించారు. తరువాత ధాన్యం అమ్మదలిచిన తారీఖుకు సంబంధించి 3 ఆప్షన్లు ఇస్తారని దానిలో ఏదో ఒక తేదీని నిర్ణయించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అనంతరం సమయాన్ని కూడా నిర్ణయించుకోవాలని, ఆ తర్వాత ఎలాంటి రకం ధాన్యం అమ్మదలిచారో ప్రత్యేక ఆప్షన్ ఉంటుందని వివరించారు. అనంతరం వచ్చే సందేశంలో ఎంత మేర ధాన్యం బస్తాల రూపంలో అమ్మదలిచారన్నది అక్కడ నమోదు చేయాల్సి ఉంటుందని మంత్రి నాదెండ్ల తెలిపారు.
అనంతరం ఓ ప్రత్యేక సందేశం ద్వారా రైతులకు తన ధాన్యం అమ్మకం స్లాట్ బుక్ అయినట్లు షెడ్యూల్ చేయబడిన కూపన్ కోడ్ వస్తుందని మంత్రి తెలిపారు. దీంతో రైతు సులభంగా తన ధాన్యం అమ్మకం తేదీ, సమయాన్ని బట్టి తాను ఎంచుకున్న కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లి సులభంగా ధాన్యాన్ని ఎలాంటి సమస్య లేకుండా అమ్ముకోవచ్చని తెలిపారు. ప్రతి ఆప్షన్ కేవలం ఒక క్లిక్?తో రైతు సులభంగా స్లాట్ బుక్ చేసుకునే విధంగా వాట్సప్ ఆప్షన్లు అందరికీ అర్థమయ్యే రీతిలో ఇచ్చినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గంటల తరబడి రైతులు వేచి ఉండటం, ధాన్యాన్ని ఎప్పుడు కొంటారా అని బతిమిలాడుకోవడం వంటి విషయాలకు చెక్ పెడుతూ కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.
4 గంటల్లోనే నగదు జమ: ధాన్యం అమ్మిన 4 గంటల్లోనే రైతులకు నగదు జమ చేస్తున్నట్లు పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం చిర్రావూరు, ప్రాటూరులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రి పరిశీలించారు. కొనుగోళ్లలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. 17 శాతంలోపే తేమ ఉండాలనేది కేంద్రం పెట్టిన నిబంధన అని దాన్ని మాత్రమే అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మిల్లర్లు అక్రమాలకు పాల్పడితే అనుమతులు రద్దు చేస్తామన్నారు.
ప్రత్యేక క్యూఆర్ స్కానర్లను ఏర్పాటు: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ధాన్యం సేకరణ చేపట్టిందని పౌరసరఫరాల సంస్థ ఎండీ ఢిల్లీరావు తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించాలన్న ఆలోచనతో వాట్సప్ ద్వారా రైతుల వద్ద నుంచి అధికారులు ధాన్యాన్ని కొనగోలు చేస్తున్నారని చెప్పారు. ధాన్యం విక్రయించాలనుకునే రైతులు పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన నంబర్?కు హాయ్ అని సందేశం పంపిస్తే రైతు సేవా కేంద్రం సిబ్బంది సదరు రైతు సంప్రదించి, ధాన్యం వివరాలు నమోదు చేసుకుంటారని తర్వాత ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు షెడ్యూలింగ్ చేస్తారని వెల్లడించారు.
అలాగే ధాన్యం కొనుగోల్లో రైతుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు ఆర్?ఎస్?కే, రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక క్యూఆర్ స్కానర్లను ఏర్పాటు చేసినట్లు ఢిల్లీరావు వెల్లడించారు. ధాన్యం సేకరణకు ఇబ్బందులు లేకుండా సుమారు ఆరున్నర కోట్ల సంచులను సిద్ధం చేశామని, రవాణా కోసం వాహనాలను కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. ధాన్యం అమ్మిన రైతుకు 24 గంటల్లో చెల్లింపులు చేస్తామని తెలిపారు. ధాన్యం తేమ శాతంలో తేడాలు రాకుండా ఆర్?ఎస్?కేలో ఏ బ్రాండ్ తేమ శాతం కొలిచే పరికరాన్ని ఏర్పాటు చేశామో మిల్లర్ వద్ద కూడా ఆదే పరికరాన్ని అంబాటులో ఉంచామన్నారు. ధాన్యం కొనుగోల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని ఢిల్లీరావు తెలిపారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ,ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక




**నమస్తే హైదరాబాద్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో జరుగుతున్నక్రీడా పోటీల ఎంపికలలో భాగంగా 18.న పాకల జిల్లా పరిషత్ హై స్కూల్ నందు జిల్లా ఖో. ఖో జట్ల ఎంపిక జరిగింది.ఈ ఎంపికలో పాల్గొన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలేటివారిపాలెం విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో చప్పిడి అశ్విత, 14 సంవత్సరాల విభాగంలో చొప్పర లోకేష్,, ఈర్ల పూజిత రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనటానికి అర్హత సాధించారు. 19.న కనిగిరి నియోజకవర్గం కంచర్ల వారి పల్లి లో జరిగిన జిల్లా కబడ్డి సెలక్షన్స్ లో 17 సంవత్సరాల విభాగంలో మర్రి మని విష్ణు, 14 సంవత్సరాల విభాగంలో గూడూరు సంతోష్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనారు.వీరందరూ త్వరలో కర్నూల్, మచిలీపట్నం లో జరగబోవు రాష్ట్రస్థాయి ఖో. ఖో,, కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. రాష్ట్రస్థాయిలో ప్రావీణ్యం సాధించి పాఠశాలకు అదేవిధంగా గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు
ఎస్వీఎన్ కమల్ కుమార్ అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీస్సులు అందించి మరింత ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.స్థానిక పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కత్తి ఐజక్ ను పలువురు అభినందించి మునుముందు విద్యార్థులను తీర్చిదిద్దాలని శుభాకాంక్షలనుతెలియజేశారు..

# టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు భీమా చెక్కులు అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



**నమస్తే హైదరాబాద్ :** వినుకొండ నియోజకవర్గం, శావల్యాపురం మండలం, కారుమంచి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు షేక్ మస్తాన్ వలి, బత్తుల యశోద కుమారి, బత్తుల నాగమూర్తమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గురువారం లిప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు గారు కారుమంచి గ్రామంలోని వారి కుటుంబాలను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ 100 సభ్యత్వ ప్రమాద భీమా పథకం కింద ఒక్కొక్క కుటుంబానికి రూ. 5 లక్షల చొప్పున మొత్తం నగదును చెక్కుల రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. జీవీ మాట్లాడుతూ, పార్టీ కోసం పనిచేస్తూ మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండడం పార్టీ బాధ్యత అని తెలిపారు. మృతి చెందిన కార్యకర్తల సేవలను గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టకాలంలో టీడీపీ ఎల్లప్పుడూ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకోవాలి: ఎమ్మెల్యే కొండయ్య




**నమస్తే హైదరాబాద్ :** నియోజకవర్గంలోని ప్రజలందరూ ఈ నెల 30వ తేదీ లోపు నూతన గృహ నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య గురువారం ప్రకటన ద్వారా తెలియజేశారు. గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ గ్రామాలకు వచ్చి సర్వే నిర్వహిస్తాడని, సర్వేలో పక్కా గృహము లేని ప్రతి ఒక్కరు తమ వివరాలు నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు శాశ్వత గృహ నిర్మాణం ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని ఎమ్మెల్యే కొండయ్య తెలియజేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి గృహాలు మంజూరు చేయాలని అధికారులు ఆదేశించినట్లు ఆయన చెప్పారు.

# లైంగిక వేధింపులపై విచారణ

**నమస్తే హైదరాబాద్ :** నగరంలోని ఓ ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నతాధికారి ఒకరు మహిళా పీజీలను, సిబ్బందిని వేధిస్తున్నారని ఇటీవల 'ఆంధ్రజ్యోతి' వరుసగా ప్రచురించిన కథనాలపై ప్రభుత్వం స్పందించింది. ఆ వైద్యాధికారిపై మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ (డీఎంఈ)కు కూడా ఫిర్యాదు అందడంతో కమిటీతో విచారణ చేయించి, నివేదిక ఇవ్వాలని ఆంధ్రా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. ఆ మేరకు ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్యాదేవి ఐదుగురు వైద్యాధికారులతో కమిటీని నియమించారు. అందులో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి, పరిపాలనాధికారి పీవీ రమణ, జనరల్ మెడిసిన్ హెచ్ఓడీ సత్యప్రసాద్, జనరల్ సర్జరీ హెచ్ఓడీ, మైక్రోబయాలజీ హెచ్ఓడీ ఉన్నారు. వారంతా పెదవాల్తేరులోని ఈఎన్‌టీ ఆస్పత్రికి గురువారం ఉదయం పది గంటలకు వెళ్లి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విచారణ చేశారు. పీజీ విద్యార్థినులు, మహిళా వైద్యులు, సిబ్బందిని వేర్వేరుగా పిలిచి వేధింపులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నాళ్ల నుంచి ఇలా జరుగుతోంది?, ఏ విషయాల్లో ఇబ్బంది పెడుతున్నారు?...అనే అంశాలపై ఆరా తీశారు. ఆస్పత్రిలో మహిళ ఒకరు ఆడియో రికార్డింగ్‌ను డీఎంఈకి పంపించారు. అది కమిటీకి అందజేయడంతో, దానిని వినిపించి, అందులో అంశాలు వాస్తవమా?, కాదా?...అని పలువురిని ప్రశ్నించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. సిబ్బందిలో కొందరు అదంతా నిజమే అని చెప్పగా, అయితే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని కమిటీ సభ్యులు కోరగా, ఆ తరువాత తమకు మళ్లీ ఇబ్బందులు వస్తాయని, వారు వెనకడుగు వేసినట్టు సమాచారం. ఉన్నతాధికారి చరిత్ర గురించి కూడా కమిటీ ఆరా తీసింది. మహిళలు వెల్లడించిన అంశాలపై కమిటీ చర్చించి, అవసరమైతే మరోసారి ఆస్పత్రికి వెళ్లి ఇంకాస్త లోతుగా విచారణ చేయాలని కమిటీ భావిస్తున్నట్టు తెలిసింది. ఏదేమైనా రెండు రోజుల్లో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు కమిటీ నివేదిక ఇవ్వనుంది.



# అద్దంకిలో మెప్మా యూనిట్ పరిశీలన!



**నమస్తే హైదరాబాద్ :** పట్టణానికి చెందిన అంజనీ పొదుపు గ్రూపు సభ్యురాలు దిల్షాద్ మెప్మా ద్వారా జీవనోపాధి కొరకు ఫ్యాన్సీ అండ్ షూ మార్ట్ యూనిట్ ను ఏర్పాటు చేసుకున్న నేపథ్యంలో సీఎంఎం సత్యవతి, సి ఓ శ్రీలత, రాము లు గురువారం యూనిట్ ను పర్యవేక్షించారు. యూనిట్ నిర్వహణ జరుగుతున్న తీరును వారు ఆమెను అడిగి తెలుసుకున్నారు. మెప్మా ద్వారా బ్యాంకు కెనరా ఏర్పాటు చేసుకున్న యూనిట్ ను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని దిల్షాద్ కు సూచించారు. అనంతరం వారు మాట్లాడుతూ కెనరా బ్యాంక్ ద్వారా యూనిట్ ఏర్పాటుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు చెప్పారు. గ్రూపులోని మహిళలు ఆర్థికంగా స్వశక్తితో ఎదగాలనే లక్ష్యంతో వారికి యూనిట్ల ద్వారా చేయూతనిస్తున్నట్లు తెలిపారు. ప్రతి మహిళ స్త్రీ శక్తిగా ఎదగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమని వారు తెలియజేశారు. గ్రూపులోని మహిళల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.

# అక్షర ఆంధ్ర ప్రత్యేక తరగతులను వినియోగించుకోవాలి!



**నమస్తే హైదరాబాద్ :** అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని వయోజన విద్య డివిజనల్ సూపర్వైజర్ శ్రీనివాసరావు గురువారం మీడియా సమావేశంలో తెలియచేశారు. 15 నుంచి 59 సంవత్సరాల వయసులోపు నిరక్షరాస్యులకు విద్య అందించాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన చెప్పారు. నిరక్షరాస్యులు అనగా లబ్ధిదారులు కు అక్షరం పట్ల పరిజ్ఞానం కలిగించి వారి చేత పరీక్షలు రాయించి సర్టిఫికెట్లు కూడా ఇస్తామని శ్రీనివాస రావు తెలియచేశారు. ఇప్పటికే కేటాయించిన గుర్తించిన అద్దంకి, కొరిశపాడు, మార్టూరు, యద్దనపూడి కేంద్రాలలో వారికి శిక్షణ ఇస్తున్నట్లు శ్రీనివాసరావు చెప్పారు. ఒక వివో ఏ కింద పదిమంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి బ్యాంక్ నమూనా, సంతకాలు, ఫోన్ పే వంటి వాటిపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఆయా కేటాయించబడిన గ్రామాలలో నిరక్షరాస్యులు గా ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చన్న నారా భువనేశ్వరి

క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతమవుతుందని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతిలోనే ఉందన్నారు. పిల్లల పెంపకంలో తల్లి పాత్ర కీలకమైందని, చిన్నతనం నుంచే పిల్లలకు విలువలు నేర్పించాలని అన్నారు. 2వ రోజు కుప్పం నియోజక వర్గం పర్యటనలో భాగంగా పరమ సముద్రం గ్రామంలో నారా భువనేశ్వరి పర్యటించారు.కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, గురుకుల పాఠశాలలను సందర్శించారు. కేజీబీవీ నుంచి గురుకుల పాఠశాలకు విద్యార్థులతో కలిసి ఆటోలో ప్రయాణించారు. అనంతరం సామగుట్టపల్లిలో విలువల బడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని వారితో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు."పిల్లల భవిష్యత్ బాగుండాలని తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారు. వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మీపై ఉంది. ఆటపాటతో పాటు కెరీర్‌పై కూడా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. కష్టపడకుండా విజయం రాదు. విద్యార్థి దశ నుంచే లక్ష్యంతో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. ఎన్టీఆర్, అబ్దుల్ కలామ్, ధీరూభాయ్ అంబానీ, చంద్రబాబు వంటి వారంతా ఎంతో కష్టపడి ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. చంద్రబాబు గారు చిన్నతనంలో 6 కిలోమీటర్లు నడిచి స్కూల్‌కు వెళ్లేవారు. నాకు తల్లిదండ్రులే స్ఫూర్తి. మా నాన్నగారు ఎంతో కష్టపడి పైకి వచ్చారు.చిన్న వయసులో ఇంటింటికీ వెళ్లి పాలు అమ్మేవారు. ఆ తర్వాత స్కూల్ కి వెళ్లి చదువుకునే వారు. ఎంతోమంది తల్లిదండ్రులు స్థోమత లేకపోయినా వారి శక్తికి మించి పిల్లలను చదివిస్తున్నారు. వారు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని విద్యార్థులకు నారా భువనేశ్వరి సూచించారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా దృష్టి పెట్టాలని, క్రీడల్లో రాణించే విద్యార్థులకు సహాయం చేయటానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. కస్తూర్బా విద్యాలయానికి 20 కంప్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులకు అవసరమైన పరికరాలు అందేలా ఏర్పాట్లు చేస్తామని నారా భువనేశ్వరి హామీ ఇచ్చారు.విలువల బడి వ్యవస్థాపకులు లెనిల్ గారిని నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత నేర్పించి బాధ్యత కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ బడులను ఏర్పాటు చేయడం గొప్ప విషయం. నా చిన్నతనంలో స్కూల్లో మోరల్ సైన్స్ ఒక సబ్జెక్ట్ గా ఉండేది. ఇప్పుడు మళ్లీ పాఠశాలల్లో ఆ సబ్జెక్ట్ తీసుకొచ్చిన మంత్రి నారా లోకేశ్‌కు నా అభినందనలు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు క్లోజ్ అనే బోర్డులు పెట్టడం చాలా సంతోషదాయకం. నేటి సమాజంలో విలువలు తగ్గిపోతున్నాయి. టెక్నాలజీని చెడు కోసం ఉపయోగిస్తున్నారు. పిల్లల పెంపకంలో తల్లుల పాత్ర కీలకమైంది. చిన్నతనంలోనే విలువలు, సంస్కారం నేర్పాలి. పిల్లల ఆసక్తి గమనించి అందులో రాణించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

## పొలం బడిలో రైతులకు సూచనలు చేసిన ఏవో వెంకటకృష్ణ



**నమస్తే హైదరాబాద్ :** గోవాడ లో గురువారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏవో వెంకటకృష్ణ పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.పురుగుమందులు పిచికారీ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లేకపోతే పురుగుమందు శరీరం పై పడటం వలన చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. కళ్ళు, ముక్కు, నోటి ద్వారా మందు లోపలకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.మనం సాగు చేయు పంటలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని , అనవసరం గా రసాయనిక ఎరువులు మరియు పురుగుమందులు వాడటం వలన సాగు ఖర్చులు పెరగడమే కాకుండా రసాయనిక అవశేషాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన మన ఆరోగ్యం కూడా దెబ్బ తింటుంది వెంకటకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉద్యాన సహాయకురాలు శ్రీ లక్ష్మీ, వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఆత్మ బ్లాక్ టెక్నాలజీ మేనేజర్ శేషారావు, నరిశెట్టి రమేష్ బాబు, మాకినేని ఏడుకొండలు, నరిశెట్టి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ వారి ఆధ్వర్యంలో. మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం సిరిగిరిపాడు గ్రామంలో. క్రీస్తు కృపానిది ప్రార్థన మందిరంలో. మాచర్ల నియోజకవర్గ డైరెక్టర్. పాస్టర్ వేల్పుల దానియేలు నేతృత్యంలో పల్నాడు జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. రెవ. ఉప్పు తల మార్కు ఆధ్వర్యంలోవెల్దుర్తి మండల సేవకుల సదస్సు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. ఆంధ్రప్రదేశ్ యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్:డా! జయప్రకాష్ గంజికుంట ( పిడుగురాళ్ల )పాల్గొని దైవ సందేశము అందించినారు. మరియు సేవకులకు ఉన్నటువంటి సమస్యలను ఉద్దేశించి విషయాలు కూడా చర్చించారు సేవకులు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. తర్వాత. మాచర్ల పట్టణ ప్రెసిడెంట్. రెవ. టైటాస్. పాస్టర్ సామ్యూల్ పాస్టర్ రాజా. పాస్టర్. సాల్మన్ రాజు. గ్రీటింగ్ అందించారు. వెల్దుర్తి మండల ప్రెసిడెంట్. రెవ. వరప్రసాద్ వందన సమర్పణ చేశారు. ప్రేమతో ఆహ్వానించిన.జయపాల్.ని అందరూ కలసి పాస్టర్ గా అభిషేకం చేసారు.సేవకులు అందరు కలసి బిషప్. జయప్రకాష్ ని. పెద్దలను గౌరవంగా సన్మానించారు. అందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. మండల స్థాయిలో సేవకులు ఎంతోమంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం దేవునికి మహిమకరముగా జరిగినది.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆరుగురు ఎంపిక



**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా , కనిగిరి మండలం కంచర్ల వారి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిన్న జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 14, అండర్ 17 కబడ్డీ పోటీలలో సత్తా చాటిన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు..శతవసంతాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం విద్యార్థులు.. వి. మహేష్, ఎం. అజయ్ లు అండర్ 14 లో, ఎం.జస్వంత్ నాయక్, పి.అజయ్ , యం.అభి, మరియు డి. రాజశేఖర్ రెడ్డి లు అండర్ 17 కబడ్డీ ప్రకాశం జిల్లా జట్టుకు ఎంపిక అవడం జరిగినది .. వీరు రేపు కృష్ణాజిల్లా, మచిలీపట్నం నందు జరగబోవు రాష్ట్రస్థాయి అండర్ 14 విభాగం నందు, కర్నూలు జిల్లా నందు జరగబోవు రాష్ట్రస్థాయి అండర్ 17 బాలుర విభాగంలో ప్రకాశం జిల్లా జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారు అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి తెలియజేశారు... జట్టుకు ఎంపిక అయిన విద్యార్థులను..వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు డి.శ్యామల దేవి.. పి.దామోదర్ రెడ్డి.. మరియు కె. ఓబులేసు లను ప్రధ....

# శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**భక్తి ,సేవాభావంతో 30 నెలలుగా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహణ...**

**ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు వెల్లడి...**

**నమస్తే హైదరాబాద్ :** మంగళగిరిలో శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర అన్నదాన కార్యక్రమం భక్తులతో గురువారం కిటకిటలాడింది. భక్తుల సందడితో పాటు భక్తి కాంతులు వెదజల్లుతూ శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం గురువారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు అన్న ప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మంగళగిరి పానకాల స్వామి ఆలయ మెట్ల మార్గంలో సాగే ఈ అన్నదాన కార్యక్రమం పరమశివులు ఆశీస్సులతో భక్తుల సహకారంతో ఎలాంటి విరామం లేకుండా కొనసాగుతూనే ఉందని ఆయన అన్నారు. ప్రతి అమావాస్య రోజున సుమారు 3వేల మందికి అన్న ప్రసాదం అందజేస్తున్న ఈ సేవ కార్యక్రమం నిరంతరంగా కొనసాగించేందుకు ట్రస్ట్ సభ్యులు, భక్తులు దాతలు ఎంతో ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు.ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు విశేషమైనవని ఇంత పెద్ద స్థాయిలో భక్తులకు అన్న ప్రసాదం అందించడం ఆధ్యాత్మికతకు మానవత విలువలకు ప్రతీ ఆయన అన్నారు.ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. భక్తుల సేవే పరమార్ధంఆకలితో వచ్చే వారు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు ఆనందాన్నిస్తుంది అని సాంబశివరావు పేర్కొన్నారు. భక్తులు 3 వేల మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని ఆయన తెలిపారు.భక్తులకు అన్నదానం చేస్తున్న పందేటి సాంబశివరావుకు భక్తులు అభినందనలు తెలిపారు. గత 30 నెలలుగా భక్తుల సేవలో తరిస్తూ భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తున్న సాంబశివరావును స్థానిక ప్రజలు, భక్తులు కొనియాడారు. సేవాభావంతో ఆయన ప్రతి అమావాస్యనాడు ఆలయానికి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయడం విశేషం.ఈ కార్యక్రమంలో వాకర్స్ గౌరవ అధ్యక్షులు పుప్పాల కోటేశ్వరరావు, గుద్ధంటి మురహరి, కగ్గా శ్రీనివాసరావు, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, మారం మల్లికార్జునరావు,



అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, కోదాడ శ్రీనివాసరావు, భోజనపల్లి తాండవ, ఆలూరి ఉమామహేశ్వరరావు, గండికోట అచ్చయ్య, కటారి విష్ణుమూర్తి, ముద్రబోయిన శ్రీనివాసరావు, రెడ్డి వీర రాఘవులు, చిరుమామిళ్ల రంగారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, పేరు బోయిన వెంకటేశ్వరరావు, పందేటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** మండలంలోని కాకానివారిపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విధానాలతో సాగు చేస్తున్న క్షేత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి గురువారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి పంట స్థితి, ఉత్పత్తి ఖర్చులు, ప్రకృతి పద్ధతుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు.క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయం రైతుల భవిష్యత్తును రక్షించగల మార్గం అని అన్నారు. రసాయన ఎరువులు మరియు పురుగుమందులపై ఆధారపడకుండా, పశువుల ఆధారిత ఎరువులు, జీవామృతం, ఘనజీవామృతం వంటి ప్రకృతి పద్ధతులు ఉపయోగించడం వల్ల పంటలకు దీర్ఘకాలిక ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం వలన రసాయన ఎరువుల వాడకం తగ్గి ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. మట్టి సారవంతమై భూభాగం ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. రైతాంగానికి వినియోగదారులకు ఆరోగ్యకరమైన ధాన్యం కూరగాయలు అందుతాయి అని తెలిపారు. భూగర్భ జలాలు రక్షించబడి పర్యావరణానికి హాని ఉండదు అన్నారు.రైతులు నాణ్యమైన పంటలు పండించేందుకు ఈ పద్ధతులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఇలాంటి ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలు మండలంలోని ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది రైతులు ఈ పద్ధతులను అమలు చేయాలని ఆయన ప్రోత్సహించారు.కాకానివారిపాలెం గ్రామ రైతులు ఎమ్మెల్యే సందర్శనపై ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట మండల వ్యవసాయ అధికారి పోట్ల నరసింహారావు, క్షేత్ర నిర్వాహకులు కోదాటి వరప్రసాదరావు, డాక్టర్ సరళ దేవి,టీడీపీ నాయకులు రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య,వాణిజ్య విభాగ కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ సురేష్ యాదవ్, బొల్లినేని శ్రీనివాసరావు, మునుగోటి సత్యం, కోదాటి ప్రభాకర్, సీతయ్య, కందిమల్ల లక్ష్మయ్య, పాల్గొన్నారు. ఉన్నారు.

## ఆర్టిపిపిను సందర్శించిన ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్



**నమస్తే హైదరాబాద్ :** కడప జిల్లా రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ (పియుసి) పియుసి కమిటీ చైర్మన్ కూన రవి కుమార్ అధ్యక్షతన జరిగిన పియుసి సమావేశంలో పాల్గొని, థర్మల్ పవర్ ప్రాజెక్ట్(ఆర్ టి పి పి)



ను సందర్శించిన గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు, తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ . అనంతరం రివ్యూ సమావేశంలో సహచర కమిటీ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

## వైసీపీలో నూతన నియామకాలు

**నమస్తే హైదరాబాద్ :**వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్‌సీపీ పలు నూతన నియామకాలు చేపట్టింది. ఎన్టీఆర్ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలుగా రాయన భాగ్యలక్ష్మి(విజయవాడ మేయర్)ని, మహిళా విభాగం రాష్ట్ర అధికార ప్రయినిధిగా సంపతి విజితలను నియమిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డిని, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్‌గా మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ కుమార్ రెడ్డి ని నియమించారు.



## నేడు హైదరాబాద్ లో పర్యటిస్తున్న జగన్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ గురువారం హైదరాబాద్ కు వచ్చారు. అక్రమాస్తుల కేసులో నాంపల్లిలోని సీబీఐ కోర్టులో విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు, జగన్ అభిమానులు బేగంపేట ఎయిర్ పోర్ట్ వద్ద, నాంపల్లి సీబీఐ కోర్టు సమీపంలో హల్ చల్ చేశారు. వైసీపీ జెండాలు, ప్లకార్డులు ప్రదర్శిస్తూ జగన్ కు అనుకూలంగా నినాదాలు చేశారు. '2029లో రప్పా రప్పా' అంటూ జగన్ అభిమానులు నినాదాలు చేయడం వివాదాస్పదంగా మారింది. బేగంపేట ఎయిర్ పోర్టు వద్దకు భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు రావడంతో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఎయిర్ పోర్టు లోపలికి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేసిన కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.

# సినిమా



## ‘ది గర్ల్‌ఫ్రెండ్’ స్ట్రీమింగ్ ఎప్పటినుంచంటే?

ఓవైపు స్టార్ హీరోలతో కలిసి పాన్ ఇండియాల్లో నటిస్తోన్న రష్మిక మందన్నా మరోవైపు లేడీ ఓరియంటెడ్ మూవీస్ తోనూ మెప్పిస్తోంది. తాజాగా ఆమె నటించిన సినిమా ది గర్ల్ ఫ్రెండ్. అందాల రాక్షసి సినిమాతో హీరోగా మెప్పించి చిలసౌ సినిమాతో జాతీయ అవార్డు అందుకున్న రాహుల్ రవీంద్రన్ ఈ లేడీ ఓరియంటెడ్ సినిమాను తెరకెక్కించడం విశేషం. దసరా ఫేమ్ దీక్షిత్ శెట్టి రష్మికకు జోడీగా నటించాడు. నవంబర్ 07న థియేటర్లలో విడుదలైన ఈ టాక్సిక్ లవ్ స్టోరీ సూపర్ హిట్ గా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. చాలా తక్కువ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లకు పైగానే కలెక్షన్లు సాధించింది. టాక్సిక్ బాయ్ ఫ్రెండ్స్ ఉన్న అమ్మాయిలు పర్సనల్‌గా.. ప్రొఫెషనల్‌గా ఎలా ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని ఈ సినిమాలో చక్కగా చూపించారు డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్. దీంతో చాలా మంది అమ్మాయిలు ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను ఓన్ చేసుకున్నారు. అదే సమయంలో ఓ అమ్మాయి ఈ సినిమా చూసి చున్నీ తీసేసి ‘నేను కూడా ఇలాగే జీవిస్తాను’ అంటూ చెప్పడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికీ ఈ సినిమా థియేటర్లలో హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో ఆడుతుండడం విశేషం.అమ్మాయిలకు తెగ నచ్చేసిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఓటీటీలో చూడాలని చాలా మంది ఉవ్విళ్లూరుతున్నారు. ఈ నేపథ్యంలో రష్మిక సినిమా ఓటీటీ రిలీజ్ గురించి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ఓటీటీ దిగ్గజం నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకుంది.ఇందుకోసం చిత్ర నిర్మాతలకు ఏకంగా రూ. 14 కోట్లు చెల్లించినట్లు సమాచారం. ఒప్పందం ప్రకారం డిసెంబర్ 11 నుంచి ది గర్ల్ ఫ్రెండ్ సినిమాను స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ప్రస్తుతానికి ఇది కేవలం రూమర్ మాత్రమే. త్వరలోనే దీనిపై ఓ అధికారిక ప్రకటన వెలువడనుంది.అల్లు అరవింద్, ధీరజ్ మొగిలినేని సంయుక్తంగా నిర్మించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో అను ఇమ్మాన్యుయేల్ మరో కీలక పాత్ర పోషించింది. రావు రమేశ్, రోహిణీ తదితరులు వివిధ పాత్రల్లో మెరిశారు.





## వెయిట్‌తో పాటు డయాబెటిస్ కంట్రోల్..!

శతాబ్దాలుగా భారతీయ వంటకాలు, ఆయుర్వేదం రెండింటిలోనూ ఉపయోగించబడుతున్న దాల్చిన చెక్క ఉపయోగాలు తప్పక తెలుసుకోవాలి. ముఖ్యంగా ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీటిని తీసుకోవడం వల్ల బోలెడన్నీ బెనిఫిట్స్ ఉన్నాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కేవలం 15 రోజులు దాల్చిన చెక్క నీటిని తాగితే చాలు%౸% మీ ఆరోగ్యాన్ని లోపలి నుండి మార్చే ఐదు అద్భుతాలను గమనిస్తారు. దీనిని తయారు చేయడం కూడా చాలా సులభం. ఖాళీ కడుపుతో దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల కలిగే 5 అద్భుతమైన ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం%౸%త్వరగా బరువు తగ్గుతారు:

దాల్చిన చెక్క నీరు సహజమైన కొవ్వును కరిగించేది. ఇది మీ శరీరంలో జీవక్రియను పెంచుతుంది. జీవక్రియ వేగవంతం అయినప్పుడు, నిల్వ ఉన్న కొవ్వు కరగడం ప్రారంభమవుతుంది. ఇది బొడ్డు కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది.రక్తంలో చక్కెర నియంత్రణలో ఉంటుంది:

మీరు ప్రీ-డయాబెటిక్ లేదా చక్కెర సమస్యలు కలిగి ఉంటే ఇది మంచి ఔషధంగా పనిచేస్తుంది. దాల్చిన చెక్క ఇన్సులిన్ లాగా పనిచేస్తుంది. మీ రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా నిరోధిస్తుంది.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది:

దాల్చిన చెక్క శరీరంలో “చెడు” కొలెస్ట్రాల్ (%ూణూ%), ట్రైగ్లిజరైడ్లను తగ్గించడంలో సహాయపడే లక్షణాలను కలిగి ఉంది . కొలెస్ట్రాల్ మంచి స్థితిలో ఉన్నప్పుడు, గుండెపై ఒత్తిడి తగ్గుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని దూరం చేస్తుంది.

జీర్ణక్రియ మెరుగ్గా ఉంటుంది:

మీరు తరచుగా గ్యాస్, మలబద్ధకం లేదా ఆమ్లత్వంతో బాధపడుతుంటే దాల్చిన చెక్క నీరు తాగడం మర్చిపోవద్దు. ఇది కడుపు ఆరోగ్యానికి అద్భుతమైనది. ఇది ప్రేగులను శుభ్రపరుస్తుంది. ఉదయం మీ కడుపు ఖాళీ చేయడాన్ని సులభతరం చేస్తుంది. కడుపు సంబంధిత ఇతర సమస్యలను తగ్గిస్తుంది.

రోగనిరోధక శక్తి, చర్మానికి ప్రయోజనం:

దాల్చిన చెక్కలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ శరీరాన్ని లోపలి నుండి బలోపేతం చేస్తాయి. వ్యాధితో పోరాడటానికి మీ రోగనిరోధక శక్తిని పెంచుతాయి. మీ శరీరం లోపలి నుండి శుభ్రపరచబడినప్పుడు, దాని ప్రభావాలు మీ చర్మంపై కూడా కనిపిస్తాయి. ఇది సహజమైన మెరుపును ఇస్తుంది.

దాల్చిన చెక్క నీటిని ఎలా తయారు చేయాలి:

ఒక గ్లాసు నీళ్ళు తీసుకుని, అందులో అర టీస్పూన్ దాల్చిన చెక్క పొడి లేదా 1 అంగుళం దాల్చిన చెక్క వేసి, రాత్రంతా నానబెట్టి, ఉదయం ఆ నీటిని కొద్దిగా వేడి చేసి, ఖాళీ కడుపుతో తాగేయాలి.



## చలికాలంలో అల్లం టీ మ్యాజిక్..

చలికాలం ప్రారంభమైంది.. రోజురోజుకీ చలి తీవ్రత పెరిగిపోతుంది. ఈ సీజన్?లో ఒంట్లో వేడిని పెంచే ఆహారం తీసుకోవడం ఎంతో అవసరం. అందులోనే శరీరానికి మేలు చేసే వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్న రోజుల్లో ఉదయాన్నే అల్లం టీ తాగితే శరీరంలో వేడి స్థిరంగా ఉంటుంది. ఇది సాధారణ డ్రింక్ మాత్రమే కాదు, ఒక పవర్‌ఫుల్ నేచురల్ రెమెడీ.

అల్లంలో జింజరాల్స్, షోగాల్స్ అనే కాంపౌండ్లు యాంటీ-ఆక్సిడెంట్స్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ ప్రాపర్టీస్ ఉంటాయి. %చీజదీ×% రిసెర్చ్ ప్రకారం, అల్లం యాంటీ-ఇన్ఫ్లమేటరీ, యాంటీ-నాయూసియా ఎఫెక్ట్స్‌తో శరీరాన్ని రక్షిస్తుంది. చలికాలంలో దగ్గు, జలుబు వంటి సీజనల్ ఇన్ఫెక్షన్లు పెరుగుతాయి. అల్లం టీ రోజూ తాగితే ఇమ్యూనిటీ పెరుగుతుంది. అల్లం శరీరంలో వేడిని పెంచడమే కాదు, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. అల్లం టీ రోజూ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో చూద్దాం%౸

ఇన్ఫెక్షన్లకు చెక్?

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు సాధారణం. అల్లం టీలోని జింజరాల్స్ గొంతు నొప్పి, దగ్గును తగ్గించి, శ్వాసకోశ సమస్యలను అరికడతాయి. అల్లం యాంటీ-మైక్రోబయల్ ప్రాపర్టీస్‌తో బాక్టీరియా, వైరస్‌లను చంపుతుంది. రోజూ ఒక కప్ అల్లం టీ తాగితే, ఫ్లూ, జలుబు రిస్క్ 30% తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. అల్లంలోని విటమిన్ %జ%, మెగ్నీషియం రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.

చలికాలంలో మెటబాలిజం తగ్గుతుంది. గ్యాస్, జీర్ణక్రియ సమస్యలు పెరుగుతాయి. అల్లం జీర్ణరసాలను పెంచి, గ్యాస్‌ను తగ్గిస్తుంది. అల్లం గట్ హెల్త్‌ను మెరుగుపరచి ఉబ్బరం, వికారాన్ని తగ్గిస్తుంది. ఇది గ్యాస్ట్రిక్ ఎంప్టీయింగ్‌ను వేగవంతం చేస్తుంది. చలికాలంలో హెవీగా ఉండే ఆహారం జీర్ణం చేయడానికి సహాయపడుతుంది.

చలికాలంలో రక్తనాళాల్లో బ్లడ్ ప్రెషర్ పెరుగుతుంది. అల్లం రక్త ప్రసరణను మెరుగుపరచి, ఆక్సిజన్ సరఫరాని పెంచుతుంది. అల్లం %ూణూ% కొలెస్ట్రాల్‌ను తగ్గించి, క్లాట్ ఫార్మేషన్ సమస్యను తగ్గిస్తుంది. తరచుగా అల్లం తీసుకోవడం వల్ల రక్తపోటు తగ్గుతుంది.

అల్లం శరీరాన్ని వేడిగా ఉంచి, లెథర్జీని అరికడుతుంది. గ్రీన్ టీతో కలిపి అల్లంని తీసుకుంటే చలికాలంలో ఎండ్యూరెన్స్ పెరుగుతుంది, ఇది థర్మల్ సెన్సేషన్‌ను మెరుగుపరుస్తుంది, శరీరంలో శక్తిస్థాయిల్ని పెంచుతుంది. అల్లం మెన్స్ట్రువల్ క్రాంప్స్, మసల్ సోర్‌నెస్, ఆస్టియోఆర్థ్రైటిస్ పెయిన్‌ను తగ్గిస్తుంది.

## పెత్తనం అంతా ధోనిదే..

చెన్నై సూపర్ కింగ్స్ జట్టుతో మహేంద్ర సింగ్ ధోనీకి ప్రత్యేకమైన అనుబంధం ఉంది. 2008లో చెన్నై ఫ్రాంచైజీలో చేరిన ధోని.. అప్పటి నుంచి ధోని అంటే సీఎస్కే.. సీఎస్కే అంటే ధోనిలా మారిపోయింది. ‘నాట్ ఎట్’ అంటూ ధోని కూడా తనకు బాడీ సహకరించినంత వరకు ఐపీఎల్ ఆడాలని భావిస్తున్నాడు. అందుకు తగ్గట్టుగా ఐపీఎల్ 2026లో మైదానంలోకి దిగుతాడు ధోని. ఇదిలా ఉంటే.. తాజాగా సంచలన ట్రేడ్‌తో రాజస్థాన్ రాయల్స్ నుంచి సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకుంది చెన్నై. అతడు జట్టులో చేరినా.. తమ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ అని స్పష్టం చేసింది సీఎస్కే యాజమాన్యం. అయితే రుతురాజ్ గైక్వాడ్ పేపర్ కెప్టెన్ మాత్రమేనని.. జట్టు పెత్తనమంతా ధోనీదేనంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. దీనిపై తాజాగా మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ కూడా స్పందించాడు.

ధోని జట్టులో ఉన్నంతకాలం రుతురాజ్ గైక్వాడ్ కేవలం ‘పేపర్ కెప్టెన్’ మాత్రమేనని మహమ్మద్ కైఫ్ పేర్కొన్నాడు. జట్టు కెప్టెన్‌గా ధోని లేకపోయినా.. అతడి ఆధిపత్యం కొనసాగుతుందని.. జట్టును ‘షాడో కెప్టెన్’గా నడిపిస్తాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఈ క్రమంలోనే రాజస్థాన్ రాయల్స్ నుంచి జట్టులో చేరిన సంజూ శాంసన్ కూడా వట్టి దద్దమ్మ అని.. భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా అతడ్ని తీసుకున్నారని ఫ్యాన్స్ అంటున్నారు. ధోని స్థానాన్ని సంజూ శాంసన్ భర్తీ చేస్తాడని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. అలాగే రాయల్స్ జట్టులో ఉన్నప్పుడు కూడా శాంసన్ తన అభిప్రాయాలను కెప్టెన్‌గా పరిగణనలోకి తీసుకోలేదని.. బయటకు వచ్చాడు.. ఇప్పుడు కూడా సైలెంట్‌గా ఉండాలని చెన్నైకి ధోనినే అంతా అని సీఎస్కే ఫ్యాన్స్ అంటున్నారు.



## గుడ్ న్యూస్.. రోహిత్, కోహ్లీ రీఎంట్రీ.

సౌతాఫ్రికాతో జరుగుతున్న టెస్ట్ సిరీస్ ముగిసిన వెంటనే టీమిండియా మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధమవుతోంది. నవంబర్ 26న గౌహతిలో రెండో టెస్ట్ ముగియనుండగా, కేవలం నాలుగు రోజుల వ్యవధిలోనే అంటే నవంబర్ 30న రాంచీ వేదికగా తొలి వన్డే జరగనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ త్వరలోనే భారత జట్టును ప్రకటించనుంది.

రోహిత్, కోహ్లీ రీఎంట్రీ..ఈ సిరీస్ ద్వారా టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ తిరిగి వన్డే జట్టులోకి అడుగుపెట్టనున్నారు.

హార్దిక్ పాండ్యా దూరం..ఆసియా కప్ సందర్భంగా గాయపడిన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఈ సిరీస్‌కు దూరంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గాయం నుంచి కోలుకున్నప్పటికీ, నేరుగా అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడకుండా, సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో బరోడా తరపున ఆడి తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకోనున్నాడు.

కెప్టెన్సీపై సందిగ్ధత.. ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్న శుభ్‌మన్ గిల్ ఈ సిరీస్‌కు అందుబాటులో ఉంటాడా లేదా అన్నది అనుమానంగా ఉంది. ఒకవేళ గిల్ దూరమైతే, అనుభవజ్ఞుడైన రోహిత్ శర్మ తిరిగి పగ్గాలు చేపట్టే అవకాశం ఉంది. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా గాయంతో దూరమవడంతో రుతురాజ్ గైక్వాడ్‌కు జట్టులో చోటు దక్కవచ్చు.

రాబోయే టీ20 సిరీస్‌లను దృష్టిలో ఉంచుకుని జస్‌ప్రీత్ బుమ్రాకు ఈ వన్డేల నుంచి విశ్రాంతినివ్వనున్నారు.

భారత జట్టు (అంచనా): పేసర్లుగా సిరాజ్, అర్ష్‌దీప్, హర్షిత్ రాణా, ప్రసిధ్ కృష్ణ రేసులో ఉండగా.. స్పిన్నర్లుగా కుల్దీప్, వరుణ్ చక్రవర్తి కొనసాగే అవకాశం ఉంది. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్, బ్యాకప్‌గా రిషభ్ పంత్ ఎంపికయ్యే ఛాన్స్ ఉంది.

అంచనా జట్టు: రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్/యశస్వి జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రిషభ్ పంత్, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే/నితీష్ కుమార్ రెడ్డి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తి



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..